ప్రజాశక్తి

గురువారం 13 మార్చి 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

‘యువ’ ఆగ్రహం

- వైసిపి ఆధ్వర్యాన ప్రదర్శనలు
- బారికేడ్లతో అడ్డుకున్న పోలీసులు
- శ్రేణులు, పోలీసుల మధ్య తోపులాట, వాగ్వాదం

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, విద్యాదీవెన, నిరుద్యోగ భతి ఇవ్వాలని కోరుతూ వైసిపి ఆధ్వర్యంలో బుధవారం యువత పోరు నిర్వహించారు. ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రం విజయవాడ, కృష్ణాజిల్లా కేంద్రం మచిలీపట్నంలో ధర్నాలు నిర్వహించారు. విజయవాడ కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు తరలివచ్చారు. కోర్టుల సెంటర్‌లోని సీవీఆర్ స్కూల్ వద్ద నుంచి మ్యూజియం రోడ్డు గుండా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు వారిని అడ్డుకునేందుకు మ్యూజియం రోడ్డులో నాలుగు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. వారిని వెనక్కి పంపే ప్రయత్నం చేశారు. కలెక్టరేట్‌కు

మచిలీపట్నంలో ప్రదర్శన నిర్వహిస్తున్న వైసిపి శ్రేణులు

విజయవాడలో వైసిపి శ్రేణులను అడ్డుకుంటున్న పోలీసులు

వెళ్లకుండా అడ్డుకోవడంతో తోపులాట జరిగింది. కలెక్టరేట్ గేట్లు వేసి మరీ లోపలికి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. నాయకులను సైతం నిలిపివేయడంతో వాగ్వాదం జరిగింది. పోలీసుల నిర్బంధాలను దాటుకుని కలెక్టరేట్‌కు చేరుకున్నారు. కూటమి ప్రభుత్వ విద్యార్థి, యువజన వ్యతిరేక విధానాలపై నినాదాలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, విద్యాదీవెన, నిరుద్యోగ భతి చెల్లించాలని, డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని నినదించారు. అనంతరం డిఆర్‌ఒకు నేతలు వినతిపత్రం అందజేశారు. మచిలీపట్నంలో యువత పోరులో భాగంగా కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కొందరు పెనమలూరు మండలం కానూరు నుంచి భారీ ర్యాలీగా మచిలీపట్నం వచ్చారు.

(పూర్తి వివరాలు లోపలి పేజీల్లో)

పైసలిస్తేనే ఫైలు కదిలేది!

ఎఎన్‌ఎంల ప్రమోషన్ల ప్రక్రియలో తీవ్ర జాప్యం

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని లా ఉంది వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో పనిచేస్తున్న గ్రేడ్ టు ఏఎన్‌ఎంల పరిస్థితి. ఉద్యోగోన్నతుల ప్రక్రియకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి నాలుగు నెలలవుతున్నా ఫైలు మాత్రం ఒక్క అడుగు కూడా ముందుకు కదలడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే అనేక జిల్లాల్లో వీరికి సంబందించిన ప్రక్రియ పూర్తయి విధుల్లో కూడా చేరారు. అయితే కష్ణా జిల్లాలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఈ ప్రక్రియ సాగుతోంది. కొంత మంది అధికారి స్థాయి ఉద్యోగులు వచ్చిన అవకాశాన్ని ఎలాగైనా “సద్వినియోగం” చేసుకోవాలనే ఆలోచనతో ఉద్యోగోన్నతుల ఫైల్‌ను ముందుకు కదలనీయకుండా తొక్కిపెట్టినట్లు ఆయా వర్గాల ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. పైగా ప్రమోషన్లు తీసుకునేటప్పుడు కొంత మొత్తంలోనైనా ఖర్చు పెట్టుకోలేరా అంటూ సంబంధిత శాఖకు చెందిన ఓ అధికారి దబాయిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి కష్ణాజిల్లా పరిధిలో 272 గ్రేడ్ టు ఏఎన్‌ఎం పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. అలాగే 272 మంది అర్హులు కూడా ఉన్నారు. ఉద్యోగోన్నతుల భర్తీ ప్రక్రియ గురించి వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ గత ఏడాది అక్టోబర్లోనే ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి అప్పటి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. అయితే ప్రమోషన్లలో తమకు అన్యాయం జరుగుతోందని కొంతమంది ఉద్యోగులు కోర్టును ఆశ్రయించినట్లు తెలిసింది. దీంతో ప్రమోషన్ల ప్రక్రియకు బ్రేక్ పడినట్లు సమాచారం. ప్రస్తుతం కోర్టులో కూడా వీటికి సంబంధించి కేసులు క్లియర్ అవడంతో ఉద్యోగోన్నతులకు ఎటువంటి ఆటంకం లేదు. అయినా ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి మాత్రం వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కాలయాపన చేస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎఎన్‌ఎంల ఆవేదనను జిల్లా ఉన్నతాధికారులు అర్థం చేసుకుని ప్రమోషన్ల ప్రక్రియను త్వరగా పూర్తి చేసి న్యాయం చేయలని కోరుతున్నారు.

ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శర్మిష్ట

ఇటీవల వరకు ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ అమలులో ఉండటం వల్ల ఎఎన్‌ఎం ప్రమోషన్లలో కొంత ఆలస్యమైందని కృష్ణాజిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. ఉమ్మడి జిల్లా ప్రక్రియ కనుక ఏలూరు పరిధిలో ఒకరు ఆర్‌టిఐ యాక్ట్ ద్వారా సమాచారం అడిగారని, ఈ రెండు కారణాలు వల్ల ప్రమోషన్ల ప్రక్రియ ఆలస్యమైందని తెలిపారు. ఇందుకు మరే ఇతర కారణాలు లేవన్నారు.

ఇసుక క్వారీపై అధికారుల దాడి

13 ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కృష్ణాజిల్లా ఇబ్రహీంపట్నం ఇసుక క్వారీపై బుధవారం సాయంత్రం అధికారులు దాడులు చేశారు. 13 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నారు. మైన్స్ ఏడి వీరస్వామి, రాష్ట్ర మైనింగ్ అధికారులు ఈ దాడులు చేశారు. దాడిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 13 ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇబ్రహీంపట్నం వద్ద కష్ణా నదిలో నిబంధనలకు విరుద్ధంగా పడవలతో ఇసుక తవ్వకాలు జరిపి అక్రమంగా రవాణా చేస్తున్నారని తమకు సమాచారం అందిందని తెలిపారు. ఈ దాడిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 23 ట్రాక్టర్లు పట్టుకున్నామని తెలిపారు. అయితే పోలీస్ స్టేషన్‌కు తరలించే క్రమంలో 10 ట్రాక్టర్లతో డ్రైవర్లు పరారయ్యారని తెలిపారు. కేవలం 13 టాక్టర్లు మాత్రమే పోలీస్ స్టేషన్‌కు చేరాయని తెలిపారు. నదిలో నుండి అక్రమంగా ఇసుకను తీసుకువస్తున్న 13 పడవలు, కొన్ని జెసిబిలను సైతం గుర్తించామని, వాటిపై కూడా కేసులు (మిగతా 2లో)

అధికారులు స్వాధీనం చేసుకున్న ట్రాక్టర్లు

రైల్వే భద్రతా తనిఖీలు

పలు స్టేషన్లను పరిశీలించిన ఎస్‌సి రైల్వే జిఎం జైన్

ప్రజాశక్తి - విజయవాడ : దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ బుధవారం విజయవాడ డివిజన్‌లోని కాకినాడ-సామర్లకోట-రాజమండ్రి-నిడదవోలు-ఏలూరు సెక్షన్‌ను తనిఖీ చేశారు. ఈతనిఖీ సమయంలో ఆయనతోపాటు విజయవాడ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర పాటిల్, ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. కాకినాడ పోర్ట్ రన్నింగ్ రూమ్‌లో రైల్వే జిఎం తనిఖీని ప్రారంభించారు. అక్కడ లోకో సిబ్బందికి అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడారు. రన్నింగ్ రూమ్ వద్ద మొక్కలు నాటారు. అనంతరం సామర్లకోట రైల్వేస్టేషన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రయాణీకులకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. స్టేషన్ మాస్టర్ కార్యాలయం, సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని కూడా పరిశీలించారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ప్రయాణీకుల సౌకర్యాలు, సర్క్యులేటింగ్‌పై సమీక్షించారు. అధికారులతో మరిన్ని అభివద్ధి ప్రణాళికలపై చర్చించారు. గోదావరి రైల్వే వంతెనను క్షుణ్ణంగా పరిశీలించి, వంతెన, రైలు పట్టాల భద్రతా అంశాలను సమీక్షించారు. జనరల్ మేనేజర్ నిడదవోలు రైల్వే స్టేషన్‌కు వెళ్లి, అమత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా స్టేషన్‌లో చేపట్టిన పునరాభివద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ తనిఖీ సమయంలో పలువురు ప్రజాప్రతినిధులు జనరల్ మేనేజర్‌ను కలుసుకుని తమ ప్రాంతానికి సంబంధించిన రైలు అభివద్ధి పనులకు సంబంధించిన ప్రాతినిధ్యాలను సమర్పించారు. అనంతరం లెవల్ క్రాసింగ్ గేట్ నంబర్ 368ను, ఏలూరు రైల్వే స్టేషన్‌ను పరిశీలించారు.

13-3-2025 గురువారం

ఇఫ్తార్ (సాయంత్రం) : 6.22

14-03-2025 శుక్రవారం

సహర్ (ఉదయం) : 4.59

గ్రామపంచాయతీ కార్యాలయం, జక్కుల నెక్కలం

టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి. నెం. 08/2024 **తేది:12-3-2025**

కృష్ణాజిల్లా గన్నవరం మండలము జక్కులనెక్కలం గ్రామ పంచాయితీ నందు 2024-2025 ఆర్థిక సంవత్సరమునకు అనగా 01-04-2025 నుండి 31.03.2026 తేది వరకు ఈ దిగువ షెడ్యుల్ దాఖలా ఐటమ్ 1 పారిశుధ్య కాంట్రాక్టు లేబర్ టెండర్ ఏజెన్సి పద్ధతి పై నిర్వహించుటకు ది: 18.03.2025 సోమవారం ఉదయము 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గ్రామ పంచాయితి కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 2.00 గంటలకు అప్పటికి హాజరైనా టెండర్ల దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. మరియు ఐటమ్ 2 అధికృత డీలర్ల నుండి ది: 18.03.2025 సోమవారం ఉదయము 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రామ పంచాయితి కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 2.30 గంటలకు అప్పటికి హాజరైనా టెండర్ల దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	రోజు వారి పారిశుధ్య పనులు రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ, మరియు వీధి లైట్ల నిర్వహణ పనులు పని వాళ్ళ సంఖ్య - 3	01-04-2025 నుండి 31.03.2026 వరకు (1 సం॥ కాలము)	200/-
2	పారిశుద్ధ్య సామాగ్రి,	2025 2026 ఆర్థిక సంవత్సరమునకు	1000/-
3	పి.డబ్ల్యూ.యస్ సామాగ్రి	2025-2026 ఆర్థిక సంవత్సరమునకు	1000/-
4	వీధి లైట్ల సామాగ్రి సరఫరా	2025-2026 ఆర్థిక సంవత్సరమునకు	1000/-

1) ఈ గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి పైకము చెల్లించబడును. ఆలస్యమునకు ఎటువంటి హామీ ఇవ్వబడదు. 2) గతములో ఈ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
3) టెండర్లు తిరస్కరించుటకు గాని ఆమోదించుటకు గాని పంచాయితీకి అధికారము కలదు.
4) సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన తదుపరి పేమెంట్ చేయబడును.
5) పారిశుద్ధ్య సామాగ్రి,పి డబ్ల్యూ యస్ సామాగ్రి, వీధి లైట్ల సామాగ్రి సరఫరా సప్లయి చేయు డీలర్లు సంయుక్త కల్లెకర్ వారి ఆమోదము పొందిన డీలర్లకు అనుమతించబడును.

(సం) శ్రీ మాకుల చిరంజీవి,
సర్పంచ్, గ్రామ పంచాయితీ,
జక్కులనెక్కలం.

(సం) శ్రీ కె.వెంకటేశ్వరరావు,
పంచాయితీ కార్యదర్శి,
జక్కులనెక్కలం.

గ్రామ పంచాయతీ కార్యాలయం, బిళ్ళనపల్లి

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, బిళ్ళనపల్లి గ్రామ పంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు గాను ది. 16-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	పని వ్యక్తులు	టెండరు పని కాలం	ధరవత్తు
1.	మోటారు ఆపరేటర్లు	01	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ 1,000/-
2.	స్వీపర్లు	02	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 1,000/-
3.	ఎలక్ట్రీషియన్	01	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ 1,000/-

గమనిక: 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంటు ఇవ్వబడును.

సం// శ్రీ వెలివెల రామకృష్ణ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, బిళ్ళనపల్లి

సం// సిహెచ్.ఆంజనేయులు
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, బిళ్ళనపల్లి

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొత్తపల్లి

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ నందు ఈ క్రింద తెలిపిన కాంట్రాక్టు పనులను చేయుటకు ది. 01-04-2025 నుండి ది. 31-03-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము పనిచేయుటకు గాను ది. 16-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.లకు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శి గారిచేగాని లేదా వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు ఉదయం 12-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లు తెరువబడును. మిగిలిన వివరముల కొరకు కార్యాలయం పనిచేయువేళలందు తెలుసుకొనవచ్చును.

వ.నెం	టెండరు వివరములు	పని వ్యక్తులు	టెండరు పని కాలం	ధరవత్తు
1.	మోటారు ఆపరేటర్లు	01	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ 1,000/-
2.	స్వీపర్లు	02	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ. 1,000/-
3.	ఎలక్ట్రీషియన్	01	1-04-2025 నుండి 31-03-2026 వరకు	రూ 1,000/-

గమనిక: 1) గ్రామపంచాయతీలో పనిచేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) గ్రామపంచాయతీ ఆర్థిక స్థితిని బట్టి పేమెంటు ఇవ్వబడును.

సం// శ్రీమతి షేక్ హసీనాబీ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కొత్తపల్లి

సం// టి. స్రవంతి
పంచాయితీ కార్యదర్శి
గ్రామ పంచాయితీ, కొత్తపల్లి.

గ్రామ పంచాయతీ కార్యాలయం, గండేపల్లి

కంచికచర్ల మండలం, యస్.టి.ఆర్ జిల్లా

టెండరు ప్రకటన

కంచికచర్ల మండలం గండేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయములో ఈ దిగువ షెడ్యూల్ దాఖలా పనులు చేయుటకుగానూ కాంట్రాక్ట్ ఏజెన్సీ పద్ధతిపై సీల్డు టెండర్లను ది.17.03.2025వ తేదీన ఉదయం 11:00 గంటలకు ఈ దిగువ పనులు చేయుటకు పంచాయతీ కార్యదర్శిచే కానీ లేక వారి అనుమతి పొందబడిన వారిచే కానీ తీసుకొనబడి అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున మధ్యాహ్నం 12:00 గంటలకు తెరవబడును. మిగతా విషయములు కార్యాలయం పనిచేయు వేళల్లో అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పని వివరములు	కాలము	ధరావత్తు
1.	మంచినీటి సరఫరా & నిర్వహణ-2 (ఇద్దరు)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ.1000
2.	వీధి దీపముల నిర్వహణ - 1 (ఒక్కరు)		
3.	పారిశుధ్య నిర్వహణ - 4 (నలుగురు)		

నోట్ : 1.గతంలో పనిచేసిన వారికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వబడును
2.గ్రామ పంచాయతీ నిధుల లభ్యతను బట్టి పేమెంట్ చేయబడును.
3.టెండరు స్వీకరించుటకు, నిరాకరించుటకు, ఏకారణము లేకుండా రద్దు చేయు అధికారము గ్రామ పంచాయితీకి కలదు.

బొక్కా రవి కుమార్
సర్పంచ్
గ్రామపంచాయితీ - గండేపల్లి,

జె రత్నాకర్
పంచాయితీ కార్యదర్శి,
గ్రామపంచాయితీ - గండేపల్లి,

ఇసుక క్వారీపై అధికారుల దాడి

నమోదు చేస్తామని అధికారులు తెలిపారు. ట్రాక్టర్లతో పరారైన డ్రైవర్లను గుర్తించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎప్పటి నుండో తవ్వకాలు జరుగుతున్నా ఇప్పుడు ఆకస్మిక దాడిపై అనుమానాలు ఉత్పన్నమవుతున్నాయి.

CHANGE OF NAME

I, **PASUPULETI VENKATARAVAMMA** (Old Name), W/o. **Viswanadharao,** resident of D.No.6-150, Chandragudem Village, Mylavaram Mandal, NTR District, have changed my name from **PASUPULETI VENKATARAVAMMA** (Old Name) W/o. **Viswanadharao** to **PASUPULETI VENKATRAVAMMA** (New Name) W/o. **Viswanadharao**. Hereafter my name is known as **PASUPULETI VENKATRAVAMMA** (New Name) W/o. **Viswanadharao** for all purposes.

CHANGE OF SURNAME

I, CHODAVARAPU VNS KUMAR, S/o. RAMA RAO (old name) Flat No.501, Venugopala Nilayam, 6th line, NGO Colony, Guntur, Guntur District. My Name has been changed to **CHOWDAVARAPU VISWANADHA SATYA KUMAR S/o. RAMA RAO (New name)**.Hereafter my name is known as **CHOWDAVARAPU VISWANADHA SATYA KUMAR S/o. RAMA RAO.**

మహారాజశ్రీ 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

M.V.O.P. No. 484/2024

Between:
Telakalapalli Madhava Prasad
...Petitioner
AND
Medisetti Padmavathi and Others
...Respondents

R-2: Daggu Madhu Babu, S/o. Venkata Rao, Hindu, aged 50 years, Owner of Swift Car bearing No. AP 16 CX 7563, R/o. Flat No. 101, Gayathri Residency, Gudivada, Krishna District.
...2nd Respondent

పై నెంబరు పిటిషన్‌లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-3-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

డి.కుమారిదేవి
రాజమండ్రి **ఆర్.మైథిలి**
12-3-2025 అడ్వకేట్స్, రాజమండ్రి

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No:244/2018

వెన్నపూస ఆదిలక్ష్మి ... పిటిషనర్/వాది
వర్సెస్
వేమన నాగమ్మ మరియు ఇతరులు
... రెస్పాండెంట్స్ / ప్రతివాదులు

To,
5వ ప్రతివాది,
వేంపాటి జస్వంత్ రెడ్డి, తండ్రి నారాయణరెడ్డి, నివాసము డోర్ నెంబర్:2-56, బెల్లంవారివీధి, రింగ్‌రోడ్డు, రామవరప్పాడు, విజయవాడ రూరల్, కృష్ణాజిల్లా, ఆంధ్ర ప్రదేశ్.

పై దావాలో మీరు 5వ ప్రతివాది అయి ఉన్నారు. మీరు కావాలని నోటీసులు తీసుకోవడం లేదు. కనుక మీ వాయిదా తేది:17-03-2025న ఉదయం గం.10-30ని.లకు పై వారి కోర్టులో మీరు గాని, మీతరపు లాయర్ గారి ద్వారా వాయిదాకు హాజరై ఆన్సర్ దాఖలు చేయవలెను. లేనిచో మీ పరోక్షమున దావా తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ప్రదేశం: పొదిలి
తేదీ : 10-03-2025. ఇట్లు
బొమ్మరాజు సురేష్‌కుమార్,
అడ్వకేట్,
పొదిలి(V) & (M), ప్రకాశం జిల్లా.
ఫోన్ నెం:9866280305.

గ్రామ పంచాయతి కార్యాలయము, ఆముదార్లంక

చల్లపల్లి మండలం

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, ఆముదార్లంక గ్రామపంచాయతీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ది. 15-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు తగిన విలువలతో హామీపత్రము చెల్లించవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పని వివరము	షెడ్యూలు కాలము	చెల్లించాల్సిన ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు

నోట్ : 1) పంచాయతీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

సం/- శ్రీమతి కె.నాగరాణి
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, ఆముదార్లంక

గ్రామ పంచాయతి కార్యాలయము, పురిటిగడ్డ

చల్లపల్లి మండలం

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, చల్లపల్లి మండలం, పురిటిగడ్డ గ్రామపంచాయతీ ఈ క్రింది పనులు కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు చేయుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుండి ది. 15-3-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి వారిచేగానీ లేక వారి అనుమతి పొందిన వారిచేగానీ సీల్డు టెండర్లు స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 12-30 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు ముందుగా నిర్ణీత ధరావత్తు తగిన విలువలతో హామీపత్రము చెల్లించవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు.

వ.నెం.	పని వివరము	షెడ్యూలు కాలము	చెల్లించాల్సిన ధరావత్తు
1.	పిడబ్ల్యుఎస్ స్కీం ట్యాంక్ ఆపరేటర్-1	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	రూ.1000/-లు
2.	వీధి దీపముల మెకానిక్-1	-- డిటో--	రూ.1000/-లు
3.	పారిశుధ్య స్వీపర్-1	--డిటో--	రూ.1000/-లు

నోట్ : 1) పంచాయతీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయవలెను.
2) పంచాయతీ నిధుల నిల్వలను బట్టి పేమెంటు చేయబడును.

సం/- శ్రీమతి జి.శైలజ
పంచాయతీ కార్యదర్శి,
గ్రామపంచాయతీ, పురిటిగడ్డ.

కాకరవాయి గ్రామపంచాయతీ

ది 13 .3.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం కాకరవాయి గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 15-03-2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగలరు.

వ.నెం.	పని వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుధ్య నిర్వహణకు స్వీపర్లు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్ కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

గుర్రం సత్యవతి రామారావు
గ్రామ సర్పంచి, కాకరవాయి
వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

వై.శివనాగమణి
పంచాయతీ కార్యదర్శి (ఐ)
గ్రామ పంచాయతీ కాకరవాయి

గ్రామపంచాయతీ కార్యాలయము, గూడవల్లి

ఆర్.ఓ.సి.నెం. 85/2024 **తేది: 11.03.2025**

టెండరు నోటీసు

ఎన్‌టిఆర్‌జిల్లా, జిల్లా విజయవాడ రూరల్ మండలము గూడవల్లి గ్రామ పంచాయితీ నందు 2025-2026 ఆర్థిక సంవత్సరమునకు అనగా 01-04-2025 నుండి 31.03.2026 తేది వరకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఐటమ్ 1 పారిశుధ్య కాంట్రాక్టు లేబర్ టెండర్ ఏజెన్సి పద్ధతి పై నిర్వహించుటకు ది: 18.03.2025 సోమవారం ఉదయము 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 2.00 గంటలకు అప్పటికి హాజరైనా టెండర్ల దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును. మరియు ఐటమ్ 2 అధికృత డీలర్ల నుండి ది: 18.03.2025 సోమవారం ఉదయము 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రామ పంచాయితి కార్యాలయము వద్ద పంచాయితీ కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించబడును. అదే రోజు 2.30 గంటలకు అప్పటికి హాజరైనా టెండర్ల దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరువబడును.

వ.నెం.	పనిపేరు	కాలపరిమితి	ధరావత్తు
1.	రోజు వారి పారిశుధ్య పనులు రక్షిత మంచినీటి సరఫరా నిర్వహణ, మరియు వీధి లైట్ల నిర్వహణ పనులు పని వాళ్ళ సంఖ్య 35	01-04-2025 నుండి 31-03-2026 వరకు (1 సం॥ కాలము)	10,000/-
2.	పారిశుద్ధ్య సామాగ్రి	2025 2026 ఆర్థిక సంవత్సరమునకు	5000/-
3.	పిడబ్ల్యుయస్ సామాగ్రి	2025 2026 ఆర్థిక సంవత్సరమునకు	5000/-
4.	వీధి లైట్ల సామాగ్రి సరఫరా	2025 2026 ఆర్థిక సంవత్సరమునకు	5000/-

1) ఈ గ్రామ పంచాయితీ నిధుల లభ్యతను బట్టి పైకము చెల్లించబడును.అలస్యమునకు ఎటువంటి ముదరా ఇవ్వబడదు. 2) గతములో ఈ పంచాయితీలో పని చేసిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
3) టెండర్లు తిరస్కరించుటకు గాని ఆమోదించుటకు గాని పంచాయితీకి అధికారము కలదు.
4) సంబంధిత అధికారుల నుండి అనుమతి పొందిన తదుపరి పేమెంట్ చేయబడును
5) పారిశుద్ధ్య సామాగ్రి,పి డబ్ల్యూ.యస్ సామాగ్రి, వీధి లైట్ల సామాగ్రి సరఫరా సప్లయి చేయు డీలర్లు సంయుక్త కలెకర్ వారి ఆమోదము పొందిన డీలర్లకు అనుమతించబడును.

సం/- శ్రీమతి కె.సముద్రవేణి,
సర్పంచ్,
పంచాయితీ కార్యదర్శి

సం/- మద్దెల చింతలమ్మ,
గూడవల్లి గ్రామపంచాయతీ.
గ్రామపంచాయతీ, గూడవల్లి.

కంభంపాడు గ్రామపంచాయతీ

ది 12 .3.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం కంభంపాడు గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 16-03-2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 4 గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగలరు.

వ.నెం.	పని వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్ కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

బేతపూడి పున్నమ్మ
గ్రామ సర్పంచి, కంభంపాడు,
వత్సవాయి మండలం, ఎన్టిఆర్జిల్లా.

శివ నాగమణి,
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ కంభంపాడు,

కన్నెవీడు గ్రామపంచాయతీ

ది 12 .3.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం కన్నెవీడు గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 15-03-2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగలరు.

వ.నెం.	పని వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్ కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

చావ దుర్గారాణి
గ్రామ సర్పంచి, కన్నెవీడు
వత్సవాయి మండలం, ఎన్టిఆర్జిల్లా.

ఎస్.కె.మస్తాన్‌వల్లి
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ కన్నెవీడు

గోపినేనిపాలెం గ్రామపంచాయతీ

ది 15.3.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం గోపినేనిపాలెం గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 15-03-2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగలరు.

వ.నెం.	పని వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్ కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

బాణావత్తు శ్రీనివాసరావు
గ్రామ సర్పంచి, గోపినేనిపాలెం
వత్సవాయి మండలం, ఎన్టిఆర్జిల్లా.

వై.రేనా
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ గోపినేనిపాలెం

గ్రామ పంచాయతీ కార్యాలయం - పల్లగిరి

నందిగామ మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్.ఓ.సి.నెం. **తేదీ. 11.3.2025.**

టెండర్ ప్రకటన

ఎన్టీఆర్ జిల్లా, నందిగామ మండలం, పల్లగిరి గ్రామ పంచాయతీ సంబంధించి ఈ దిగువ ఉదహరించిన పనులు నిర్వహించుటకు కాంట్రాక్టు ఏజెన్సీ పద్ధతి ద్వారా వ్యక్తులు సప్లయి చేయుటకు మరియు ఇతర పనులకు ది. 17-3-2025వ తేదీ ఉదయం గం. 11.00 నుండి మధ్యాహ్నం గం. 1.00ల వరకు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు షెడ్యూల్డు దాఖలా ధరావత్తు చెల్లించి నిర్ణీత నమూనా నందు టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు సాయంత్రం గం. 2.30 ని. లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో టెండర్లు తెరవబడును. టెండర్లు స్వీకరించుట లేక తిరస్కరించుటకు ఏ విధమైన కారణం చూపక వాయిదా అధికారము పంచాయతీ కార్యదర్శి వారికి కలదు. వివరములకు కార్యాలయ పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

కాలపరిమితి ది.01.4.2025 నుండి ది. 31.3.2026 వరకు

వ. నెం.	వివరము	ధరావత్తు
1.	వీధి లైట్ల నిర్వహణ .. ఒకరు	రూ. 1000/-
2.	పారిశుద్ధ్య పనుల నిర్వహణ.. ఒకరు	రూ. 1000/-
3.	మంచి నీటి పనుల నిర్వహణ.. ఒకరు.	రూ. 1000/-

గమనిక: 1.గతంలో గ్రామ పంచాయతీలో పని చేసిన వారికి ప్రాధాన్యత. 2.గ్రామ పంచాయతీ నిధులు నిల్వ బట్టి వేతనాలు చెల్లింపులు చేయబడును. 3.పైన తెలిపిన పనులే కాకుండా పంచాయతీకి సంబంధించిన ఇతర పనులు చేయుటకు అంగీకారం తెలుపబడును.

చాగంటి రవి కిరణ్ రెడ్డి
సర్పంచ్, పల్లగిరి,

సిహెచ్.బాలకృష్ణ,
పంచాయతీ కార్యదర్శి, పల్లగిరి

వైసిపిని పజలు నమ్మే స్థితిలో లేరు : కొల్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

వైసీపీ నేతల డ్రామాలు, వీధి నాటకాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో రవీంద్ర మాట్లాడుతూ విద్యా వ్యవస్థ విషయంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. కూటమి అధికారంలోకి రాగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో అన్ని కాలేజీలకు కీలకమైన ఆదేశాలిచ్చామన్నారు. బకాయిల విషయంలో విద్యార్థులపై ఒత్తిడి తీసుకురావడానికి వీల్లేదని చెప్పామన్నారు. ఏ కాలేజీకి బకాయిలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

తోపుడు బండ్లు పంపిణీ

మచిలీపట్నం నగరాన్ని చెత్త లేని ఒక సుందరమైన ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దుతామనికొల్లు రవీంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని బళ్ళదొడ్డిలో రాష్ట్ర మంత్రి 20 లక్షల రూపాయల వ్యయంతో సిద్ధం చేసిన వంద చెత్త తరలించే తోపుడు బండ్లను కార్మికులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో మచిలీపట్నం సీనియర్ టీడిపి నాయకులు గొర్రెపాటి గోపీ చంద్, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ ఇలియాస్ పాషా, రూరల్ పార్టీ ప్రెసిడెంట్ కుంచే నాని, కార్పొరేటర్ మడకాని శాంతా కీర్తి, చింతచెర్ల నాగరామ్, మాజీ కౌన్సిలర్ వల్లపాటి సుబ్రహ్మణ్యం, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు మండలంలోని మంతెనలో సాంబశివరావుకు చెందిన పశువుల పాకలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేశారు. ఎస్ఐ డి.సందీప్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ.19,180 స్వాధీనం చేసుకున్నారు.

15న ఉయ్యూరులో జాబ్‌మేళా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల15న శనివారం ఉయ్యూరులోని ఎజిఅండ్ఎస్‌జి సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ, తెలిపారు. ఈ జాబ్ మేళాలో హెటిరో ల్యాబ్స్ లిమిటెడ్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటాయని తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు ఐటిఐ (ఫిట్టర్స్), ఇంటర్, డిగ్రీ, పీజీ పూర్తిచేసిన 18 నుండి 28 సంవత్సరాల్లోపు వారు అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration లింక్ ద్వారా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7981368429, 8885159008, 7032042989 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

గ్రామపంచాయతీ కార్యాలయం, ఐలూరు

టెండర్ ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, ఐలూరు గ్రామపంచాయతీ నందు ది.1-4-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలం ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకు ది.19-3-2025వ తేదీ మధ్యాహ్నం 2-00 గం.లకు టెండర్లు పంచాయతీ కార్యదర్శి గాని వారి అనుమతి పొందిన వారిచే టెండర్లు స్వీకరించ బడి అదేరోజు సాయంత్రం 3-00 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు
1.	ఎలక్ట్రీషియన్ - 1 వ్యక్తి	01-04-2025 నుండి 31-03-2026	1000/-
2.	ట్యాంకు వాచర్ - 3 వ్యక్తులు	01-04-2025 నుండి 31-03-2026	1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు.
3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ పిరాటి సుజాత
సర్పంచ్
ఐలూరు గ్రామపంచాయతీ.

సం॥ టి.వెంకటేశ్వరరావు
పంచాయతీ కార్యదర్శి,
ఐలూరు గ్రామపంచాయతీ.

గ్రామపంచాయతీ కార్యాలయం, యాకమూరు

ఆర్.ఓ.సి. నెం. నిల్/2025 **టెండరు ప్రకటన** **తేది : 12-03-2025**

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, యాకమూరు గ్రామపంచాయతీ నందు ది. 1-4-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సం॥ కాలము (2025-26) ఏజెన్సీ ద్వారా, కాంట్రాక్టు పద్ధతిపై పనిచేయుటకుగాను సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 17-03-2025వ తేదీ మధ్యాహ్నం 3-00 గం.లకు పంచాయతీ కార్యదర్శి గారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగానీ స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 3.30 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో తెరువబడును. టెండరు ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షరతులు, వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

వ.నెం.	పోస్టు వివరం	పోస్టుల సంఖ్య	కాలము	ధరావత్తు రూ.
1.	స్వీపర్లు	4	ది.1-4-2025 నుండి ది.31-3-2026 వరకు	పోస్టు 1 కి రూ.1000/- చొప్పున చెల్లించవలెను.
2.	వాటర్ వర్క్స్ - మోటారు ఆపరేటర్	1		
3.	ఎలక్ట్రీషియన్	1		

గమనిక:- 1) గతంలో అనుభవం వున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
2) పంచాయతీ నిధులు వున్నప్పుడు మాత్రమే ప్రయారిటీ ప్రకారం పేమెంట్ చేయబడును.
3) ఏదేని కారణంపై టెండర్లు రద్దుపరచుటకు గ్రామపంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.
4) సింగిల్ టెండర్సు అనగా పోస్టుల వారీగా దఖలు పర్చుటకు పోస్టు 1 కి రూ.1000/-లు ధరావత్తు చెల్లించవలెను.

సం॥ ఎస్.కె.నాగుల్‌మీరా
పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, యాకమూరు.

గ్రామ పంచాయతీ కార్యాలయం- కనకవల్లి

టెండరు ప్రకటన

తేది. 12-3-2025

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, కనకవల్లి గ్రామ పంచాయతీ నందు 1-4-2025 నుండి 31-3-2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పని చేయుటకు ది. 19-3-2025వ తేదిన మధ్యాహ్నం 02-00 గ॥లకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 03-00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరం	పనికాలము	ధరావత్తు
1.	పారిశుధ్యం పనులు- 2 వ్యక్తుల సేవలు	1-4-2025 నుండి 31-3-2026 వరకు	రూ. 1000/-
2.	ఎలక్ట్రీషియన్ కమ్ ప్లంబర్ - 1వ్యక్తి సేవలు	॥	రూ. 1000/-
3.	ట్యాంకు వాచర్ పిడబ్ల్యుఎస్ స్కీమ్ నిర్వహణ 1వ్యక్తి	॥	రూ.1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వబడును. 2. పంచాయతీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు. 3. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దు చేయుటకు పంచాయతీ వారికి పూర్తి అధికారము కలదు.

సం॥ శ్రీ పి.వి.నరసింహశర్మ
సర్పంచ్
గ్రామ పంచాయితీ, కనకవల్లి

సం// ఎన్.రాజశేఖర్
గ్రామ పంచాయితీ కార్యదర్శి
కనకవల్లి, తోట్లవల్లూరు (మం)

గ్రామపంచాయతీ కార్యాలయం, చాగంటిపాడు

తోట్లవల్లూరు మండలం, కృష్ణాజిల్లా

టెండరు ప్రకటన

కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, చాగంటిపాడు గ్రామపంచాయతీ పరిధిలో 2025-2026 సం॥నకు ది. 1-4-2025 నుండి 31-3-2026వ తేదీ వరకు అనగా ఒక సంవత్సర కాలం ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్టు లేబరు పద్ధతిపై పొందుటకు ది. 21-03-2025వ తేదీ ఉదయం 11-00 గం.ల వరకు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం 12-00 గం.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

వ.నెం.	పనివివరములు (1-4-2025 నుండి 31-3-2026 వరకు)	ధరావత్తు (ఒక్కొక్కరికి)
1.	మెయిన్ విలేజ్ పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ మరియు స్వీపర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
2.	ఎస్‌సి కాలనీ పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
3.	కళ్ళంవారిపాలెం పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
4.	ఆళ్ళవారిపాలెం పిడబ్ల్యుఎస్ స్కీమ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
5.	పిల్లివానిలంక డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ ఆపరేటర్ 1 వ్యక్తి సేవలు	రూ.1000/-
6.	ఎలక్ట్రీషియన్ కమ్ స్విచ్‌బోర్డు ఆపరేటర్ సేవలు 1 వ్యక్తి సేవలు	రూ.1000/-

నోట్ : 1 గ్రామపంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి పేమెంటు చేయబడును.
2) టెండర్లు రద్దు చేయుటకు, నిరాకరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.
3) అనుభవం కలవారికి ప్రాధాన్యతను బట్టి అవకాశం ఇవ్వబడును.

సం॥ మర్రెడ్డి లక్ష్మి
సర్పంచ్
చాగంటిపాడు గ్రామపంచాయతీ

సం/- పి. సత్యనారాయణ
పంచాయతీ కార్యదర్శి, చాగంటిపాడు
తోట్లవల్లూరు మండలం.

ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడిన ఘటనలో మహిళ మృతి చెందినది. బుధవారం మామిడి కాయల కోతకని బయలుదేరి ట్రాక్టర్లో వెళుతుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడింది. ఇందులో ప్రయాణిస్తున్న బాణావతు కుమారి (30) మృతి చెందినది. గాయపడిన గోపాల్‌ను నూజివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుమారి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నూజివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

పరిశోధనలతో విస్తృత అవకాశాలు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నానో పరికరాల రూపకల్పన పరిశోధన రంగాలలో విస్తతమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని మణిపాల్ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ భావనారి మల్లికార్జున్ అన్నారు. కేబీఎన్ కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం "ఎక్స్పాండింగ్ అకాడమిక్ ఆరిజన్స్ ఫర్ సఫస్టికేటెడ్ టెక్నాలజీస్" అనే అంశం మీద ప్రసంగ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లికార్జున్ మాట్లాడుతూ రసాయన శాస్త్ర విభాగంలో అత్యున్నత పరిశోధనలు, నవీన పరికరాల రూపకల్పన రంగాలలో శాస్త్రవేత్తల కొరత తీవ్రంగా ఉన్నదని, విద్యార్థులు ఈ విషయాల మీద దృష్టి సారిస్తే చక్కటి భవిష్యత్తు పొందవచ్చన్నారు. రసాయన శాస్త్ర అనువర్తనాలు విషయంలో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆయన ఉదాహరణలతో సమాధానాలు ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ క్యాన్సర్‌తో సహా పలు దీర్ఘకాలిక వ్యాధుల నివారణలో అవసరమైన శస్త్ర చికిత్స పరికరాలు, ఔషధాల రూపకల్పనలో నానో టెక్నాలజీ కీలకపాత్ర పోషిస్తుందని చెప్పారు. హిందూ హైస్కూల్స్ కమిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి నారాయణరావు, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఓ శైలజ, అధ్యాపకులు డాక్టర్ కే కిరణ్ కుమార్, కే పి టి విజయ్ భాస్కర్, కె స్వాతి, ఎల్ మౌనిక పాల్గొన్నారు.

శ్రీ దుర్గా భవానీ దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పున్నమి ఘాట్ దగ్గర గల శ్రీ దుర్గా భవాని దేవస్థానం పునర్నిర్మాణం నిమిత్తం బుధవారం ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యం రూ.30,1000 లు విరాళంగా అందచేశారు. అమ్మవారి విగ్రహానికి అక్షరాల రూ.2.50లక్షలు, కృష్ణ భగవానుని విగ్రహం నిమిత్తం రూ.51వేలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన విజయవాడ ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి తిరుపతి సురేష్, ముక్కామల శివరాం ప్రసాద్ పాల్గొని ఈ విరాళాన్ని శ్రీ దుర్గా భవాని దేవస్థానం కమిటీ ప్రెసిడెంట్ గంటా వెంకట్రావు, సెక్రెటరీ పైడి రాజు, కమిటీ సభ్యులకు అందచేశారు.కార్యక్రమంలో దాసి రామ్మోహన్, ఎండి ఆయాజ్, తులసి మురళి, కానాల వినోద్ కుమార్, మూర్తి రాజు, గుడి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలు, సోషల్ మీడియాపై అవగాహన

విజయవాడ : నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో పాత గుంటూరు – గుంటూరు వారి తోట ఎస్‌పికెహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు మత్తు పదార్థాలు, సోషల్ మీడియా దుర్వినియోగంపై వర్క్‌షాప్ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ అవగాహనతోనే మాదక ద్రవ్యాల వినియోగాన్ని నివారించాలన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల కు బానిసలైన వారిని ముందుగా గుర్తించి, సరి అయిన అవగాహనా, కౌన్సిలింగ్, డి అడిక్షన్ సెంటర్లకు పంపించాలని అన్నారు. అనంతరం నీతోడు మానసిక వికాస కేంద్రం జోనల్ కోఆర్డినేటర్ కె.ప్రియాంక మాట్లాడుతూ, సోషల్ మీడియా దుర్వినియోగం జరుగుతుందని, సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లకు బానిసలుగా మారిన యువత ఎక్కువ శాతం ఉన్నారన్నారు. భావోద్వేగ స్థితులలో ప్రతికూలమైన మార్పుకు దారి తీస్తుందఅన్నారు. నీతోడు మానసిక వికాసకేంద్రం జోనల్ కోఆర్డినేటర్ బి రమేష్ మాట్లాడుతూ ఇలాంటి సమస్యలతో ఉన్నవారిని బోస్కో డీ అడిక్షన్ కేంద్రాన్ని ఉచితంగా సంప్రదించవచ్చని సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490492020 అని అన్నారు. అనంతరం ఎంఇఒ బి.వి.రమణయ్య, కె.జ్యోతి కిరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ లెవెల్ స్కూల్ కాంప్లెక్స్ వివిధ ప్రభుత్వ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్క్‌షాప్‌లో మాట్లాడుతున్న బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు

శ్రీ గౌతమ్ స్కూల్లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు

ప్రజాశక్తి - వన్ టౌన్ : విద్యార్థుల్లో దాగి ఉన్న సజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఎక్స్ పెరిమెంట్స్ ఎంతగానో ఉపయోగపడతాయని గౌతమ్ విద్యా సంస్థల డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ ఎన్. సూర్యారావు అన్నారు. చిట్టినగర్‌లోని గౌతమ్ విద్యాసంస్థల స్మార్ట్ క్యాంపస్‌లో బుధవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఇందులో దాదాపు 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న రకాలైన ఆవిష్కరణలు చేసి ఔరా అనిపించారు. మానవుని జీవిత చరిత్ర, సంపూర్ణ ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అనారోగ్యానికి గల కారణాలు ఇలా పలు అంశాలను విద్యార్థులు ప్రదర్శించిన తీరు వీక్షకులను ఆశ్చర్య చకితులను చేశాయి. డైరెక్టర్ అండ్ కరస్పాండెంట్ సూర్యారావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి సైన్స్ ఎక్స్ పెరిమెంట్స్ ఎంతగానో ఉపయోగపడతాయాన్నారు. పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సదస్సును ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇలాంటి నూతనమైన ఆవిష్కరణలు, పరిశోధనలతో భవిష్యత్తు శాస్త్రవేత్తలను తీర్చిదిద్దడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పి.తులసి ఎన్డీయే కూటమి నేతలు బిఎస్‌కె పట్నాయక్, ధీటి ప్రభుదాస్, అవ్వారు బుల్లబ్బాయి, వెంపలి గౌరి శంకర్ పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మైలవరం : పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 17న జరుప తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.బాబురావు పిలుపునిచ్చారు. పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమామహేశ్వరరావుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరకపోగా కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు దిగుతుందని విమర్శించారు. మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి చెల్లించాలని, అక్రమంగా తొలగించిన వారినందరినీ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఎం సోమేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి సిహెచ్ సుధాకర్, మైలవరం పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఎర్రం శెట్టి వీరమ్మ, అంబటి శివ, చంద్రావు, ప్రసాద్, మల్లేశ్వరి, సంధ్య, కార్మికులు పాల్గొన్నారు.

వినతి పత్రాన్ని అందజేస్తున్న బాబురావు, తదితరులు

నెమలి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా వర్ధిల్లుతున్న నెమలి శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు పటిష్టమైన ఏర్పాట్లు చేయగా, ఆలయ సహాయ కమిషనర్ నేల సంధ్య పర్యవేక్షణలో ఆలయ సిబ్బంది ఆధ్యాత్మిక సేవల్లో నిమగ్నమయ్యారు. ఉత్సవాల్లో ప్రతిరోజు శ్రీ స్వామివారి ఆలయ ఉప ప్రధాన అర్చకులు తిరునాగరి గోపాలచార్యులు ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవ, అభిషేకము, నూతన వస్త్రములు సమర్పించారు. సాయంత్రం 6 గంటలకు మంగళ వాయిద్యం, పలు ప్రత్యేక కార్యక్రమాలు, ధ్వజపట ప్రతిష్టాపన నీరాజనం మంత్రపుష్పం నిర్వహించారు. మొదటిరోజు యాత్రికులు పెద్ద ఎత్తున పాల్గొని దర్శనం చేసుకున్నారు.

పంటలకు నీరందించాలి

ప్రజాశక్తి - నందిగామ : రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం అనాసాగరం శనగపాడు సవరాల వరి, మాగాణి పంటకు సాగునీరు అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఎండిపోయిన మాగాణి పంటలను సిపిఎం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ మొన్న వచ్చిన వరదల వల్ల గతంలో వేసిన పంటలు మొత్తం వరదకు నష్టపోవటం వల్ల మళ్ళీ తిరిగి వరిసాగు రైతులు సాగు చేసుకున్నట్లు తెలిపారు. ఆ సమయంలో మార్చి నెలాఖరు వరకు సాగు నీరు అందిస్తామని అధికారులు చెపితే రైతులు వరి సాగు చేసుకున్నారని కానీ ఇప్పుడు పంట చేతికి వచ్చే సమయానికి నీళ్ల లేక మొత్తం నేర్రలు కొట్టే పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే ఆ సాగర్ ద్వారా ఈ పంటలు చేతికి వచ్చిన వాటికి నిరందించాలని, లేదా ఒక ఎకరానికి పెట్టుబడి 35, 000పెట్టారు,నష్టపరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా సిపిఎం పార్టీగా డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సయ్యద్ ఖాసీం,గోపి నాయక్,కర్రి వెంకటేశ్వరావు,షేక్ హుస్సేన్,రైతులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చైతన్యయాత్రలో భాగంగా వరి పంటలను పరిశీలిస్తున్న సిపిఎం నాయకులు (ఇన్‌సెట్‌లో) నెర్రలిచ్చిన నేల

డ్రెయినేజీలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగింపు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పురపాలక సంఘం కమిషనర్ సంఘం పరిధిలోని పాత బస్టాండ్ ప్రాంతంలో డ్రైనేజీ కల్వర్టులో నీరు పారకుండా అడ్డుగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను స్వయంగా మున్సిపల్ కమిషనర్ రమణబాబు బుధవారం దగ్గరినుండి తొలగించారు. పురపాలక సంఘ కార్యాలయం ముందు చెత్తాచెదారంతో కూడిన డ్రైనేజీని పూర్తిగా క్లీన్ చేయించి బ్లీచింగ్ చల్లించారు. పట్టణ పరిధిలోని మురికి కాలువలో దోమల లార్వా పెరగకుండా ఫాగింగ్ చేయాలని పురపాలక సంఘం శానిటరీ ఇంచార్జ్ ఇన్‌స్పెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్చార్జి గురునాథం, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : బుధవారం నాడు ఉదయాన్నే అన్నా క్యాంటీన్‌ను పురపాలక సంఘం కమిషనర్ ఇవి రమణబాబు, ఎఇ ఫణి శ్రీనివాసు రైతుబజార్ వద్ద అన్న క్యాంటీన్ పరిశీలించారు. పేద ప్రజలకు అందుతున్న అల్పాహారం నాణ్యతను పరిశీలించారు. అల్పాహారం ఎలా ఉందని విషయాన్ని అక్కడ తింటున్న వారిని అడిగి తెలుసుకున్నారు. అన్న క్యాంటీన్లో పరిశుభ్రతను పరిశీలించారు. ఎప్పటికప్పుడు అన్న క్యాంటీన్ వ్యర్థాలను తొలగించాలని అక్కడ సిబ్బందికి తెలిపారు.

15 నుంచి 'స్ఫూర్తి'లో ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులు

విజయవాడ : దాదాపు సంవత్సర కాలంగా పుస్తకాలతో కుస్తీ పట్టి పరీక్షలు రాసి అలసిపోయిన విద్యార్థులకు ఆటవిడుపుగా ఉండేందుకు, వారిలో అంతర్లీనంగా దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో నగరానికి చెందిన 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్ స్కూల్ ఆధ్వర్యంలో మార్చి 15 నుంచి మే 31 వరకు ప్రత్యేక వేసవి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ స్కూల్ డైరెక్టర్ స్ఫూర్తి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణా తరగతుల్లో భాగంగా ఫ్రీ హ్యాండ్ డ్రాయింగ్, పెన్సిల్ షేడింగ్, పెన్ డ్రాయింగ్, కార్టూన్స్, పెయింటింగ్, హ్యాండ్ రైటింగ్, కాలిగ్రఫీ, పేపర్ క్విల్లింగ్, క్లే మౌల్డింగ్, మండాల ఆర్ట్, మైక్రో ఆర్ట్, లీఫ్ ఆర్ట్, ఫోటోగ్రఫీ, ఫోటోషాప్, డిజిటల్ పెయింటింగ్‌లతో పాటు మన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ వారు యేటా నిర్వహించే టెక్నికల్ గ్రేడ్ లోయర్/హయ్యర్ పరీక్షలకు, టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్సులకు కూడా ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ క్లాసెస్ నిర్వహించబడునని తెలిపారు ఆసక్తి గలవారు పాలిక్లినిక్ రోడ్‌లో లలితా జ్యూయిలరీ ఎదురుగా ఉన్న మనీషా డెంటల్ కేర్ బిల్డింగ్ గల 'స్ఫూర్తి' క్రియేటివ్ ఆర్ట్ స్కూల్‌లో గానీ లేదా 9985857599 నెంబర్‌లో గానీ సంప్రదించవచ్చున్నారు.

ఎస్ ఆర్ ఆర్ కళాశాల స్థలాన్ని ఆక్రమణదారుల నుంచి కాపాడాలి

ప్రజాశక్తి - భవానీపురం : నగరంలోని ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల స్థలాన్ని ఆక్రమణదారుల చెర నుంచి కాపాడాలని ప్రభుత్వానికి ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి, సీనియర్ రాజకీయ నాయకులు ఆకుల శ్రీనివాస్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు కూడా ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల విద్యార్థి విద్యార్థియేనని అటువంటి మహోన్నత ఉద్దేశంతో ఇచ్చిన స్థలాన్ని ఆక్రమణదారులు చెరపట్టడం బాధాకరమని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు.

అన్నదానం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కళ్ళే లలిత జ్ఞాపకార్థం పేదలకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు అన్నారు. అజిత్ సింగ్ నగర్ స్వర్గీయ కళ్ళే లలిత వీధిలో పేదలకు అన్నసమారాధన బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కళ్ళే లలిత ట్రస్ట్ అధ్యక్షుడు కళ్ళే నాగేశ్వరరావు, డైరెక్టర్లు కళ్ళే సీతా మహాలక్ష్మి, జయదుర్గ, మేఘవాణి పాల్గొన్నారు.

రవీందర్ రెడ్డికి రిమాండ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వైఎస్‌ఆర్ సోషల్ మీడియా కన్వీనర్ వర్రా రవీందర్ రెడ్డి సోషల్ మీడియాలో 2024 జనవరిలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, షర్మిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనితో మండలంలోని చిల్లకల్లు గ్రామానికి చెందిన ఎనికే గోపి చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చిల్లకల్లు ఎస్సై టి.సూర్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది పిటి వారెంట్‌పై రవీందర్ రెడ్డిని కడప నుండి తెల్లవారుజామున జగ్గయ్యపేటకు సిఐ కార్యాలయానికి తీసుకొచ్చారు. అనంతరం జగ్గయ్యపేట కోర్టు న్యాయమూర్తి వర్రా రవీందర్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధించింది.

ప్రజాచైతన్య యాత్రల దృష్టికి పలు సమస్యలు

మొవ్వలో...

పామర్రులో సమస్యలు తెలుసుకుంటున్న నాయకులు

కంకిపాడులో...

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల అంబేద్కర్ నగర్‌లో సిపిఎం ప్రజాచైతన్య యాత్ర బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తూరు జయమ్మ విపరీతంగా పెరిగిన కరెంటు బిల్లు గురించి చెబుతూ ఏసీలు లేనప్పటికి మూడు వేలు కరెంటు బిల్ వచ్చిందని ఆఫీసులు చుట్టూ తిరుగుతున్నామని తెలిపారు. భర్త కిడ్నీ పేషెంట్ అని, తాను కేన్సర్ పేషెంట్ అని ఒకరికే రూ.4 వేలు పెన్షన్ వస్తుందని, మందులకు, కుటుంబం జరగక బాధ పడుతున్నామని సాతురు వెంకటరత్తమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. వాటర్ ట్యాంక్ నిర్మాణం పూర్తైనా ప్రారంభించకపోవటంతో మంచి నీళ్లకు చాలా ఇబ్బందులు పడుతున్నామని బలే ప్రభాకరావు చెప్పారు. శ్మశానానికి స్థలం కేటాయించాలని బలే కోటేశ్వరావు కోరారు. ఈ కార్యక్రమంలో మేడంకి వెంకటేశ్వరావు, బలే రమేష్, వాకా రామచంద్రరావు పాల్గొన్నారు. **కంకిపాడు:** కంకిపాడు మండలం మద్దూరు గ్రామంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. మద్దూరు-వణుకూరు రహదారి సమస్యను పరిష్కరించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వై.వెంకటేశ్వరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ రహదారి అభివృద్ధికి నోచుకోలేదని, గత ప్రభుత్వంగానీ, ఇప్పుడున్న కూటమి ప్రభుత్వంగానీ ఈ రోడ్డును పట్టించుకోవడంలేదని అన్నారు. నిత్యం వందల మంది ప్రజలు, విద్యార్థులు, కార్మికులు, ఈ రహదారి వెంట ప్రయాణం చేస్తారని, ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని అధికారులు త్వరగా స్పందించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కంకిపాడు మండల కార్యదర్శి నరేష్, దుర్గారావు, నాగేశ్వరావు, సాంబశివరావు, అప్పారావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి (మొవ్వ):** ముప్పైకోడు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించాలని సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం నారాయణరావు ప్రభుత్వాన్ని కోరారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా బుధవారం మండలంలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ మండల పరిధిలో పెద్దారాయుడు తోటలో సుమారు 14 కిలోమీటర్ల పరిధి ఉన్న ముప్పైకోడు మురుగు కాలువలో పేరుకుపోయిన గుర్రపు డెక్క, జమ్మును తొలగించాలని కోరారు. ఐలూరు పైపులైన్ ద్వారా పెద్దా రాయుడు తోట గ్రామస్తులకు తాగునీరు రావడంలేదన్నారు. ఈ కార్యక్రమంలో చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, బత్తిన రామచంద్రరావు, దగాని రామయ్య, గోకపై మోహనరావు తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం రూరల్:** 2017 నుండి నిర్మాణం చేసి పూర్తయిన టిడ్కో జి ప్లస్ త్రీ ప్లాట్లను ప్రజలకు వెంటనే అందించాలని, అదేవిధంగా గో సంఘంలోని జి ప్లస్ త్రీ లబ్ధిదారులకు మౌలిక వసతులు కల్పించాలని సిపిఎం నగర కమిటీ సభ్యులు సిహెచ్.జయరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా టిడ్కో ఇళ్ల పీడీని సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టి.చంద్రపాల్ తదితరులు పాల్గొన్నారు. **పామర్రు:** వీరాంజనేయ కాలనీ ఏర్పడి 20 సంవత్సరాలు అయినప్పటికీ కనీసం మౌలిక సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం నాయకులు విమర్శించారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా వీరాంజనేయ కాలనీలో సిపిఎం జిల్లా నాయకులు పి.రంగారావు నాయకత్వంలో ఇంటింటికి తిరిగి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం వెంటనే జరగాలని, డ్రైనేజీ,వీధిలైట్లు సమస్యల వలన పాముల బెడద ఎక్కువగా ఉందని కాలనీవాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర్. ఐ.రాజు, ఎం.విల్సన్, కె నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి అద్దంకి నాంచారమ్మ జాతర

ప్రజాశక్తి-కోడూరు: కోడూరు మండల పరిధిలోని విశ్వనాథపల్లిలో కృష్ణా నది తీరాన వేంచేసి ఉన్న శ్రీ అద్దంకి నాంచారమ్మ తల్లి జాతర మహోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నెల 13,14 తేదీల్లో అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడానికి దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 13వ తేదీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం, 14వ తేదీ రాత్రికి అమ్మవారి గుడి ప్రధాన జాతర మహోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి జయ శ్రీ తెలిపారు. రెండు రోజుల పాటు అమ్మవారి జాతర మహోత్సవం జరుగుతుందని, దేవస్థానం వద్ద భక్తుల కోసం అన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 14 తేదీ దేవస్థానం వద్ద భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు ముఖ్యంగా ప్రకాశం, గుంటూరు జిల్లాల నుండి వేల సంఖ్యలో యాత్రికులు రానున్నారు. అవనిగడ్డ ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులను విశ్వనాథపల్లికి నడుపుతున్నట్లు ఆర్టీసీ డిఎం హనుమంతరావు తెలిపారు. గురువారం, శుక్రవారం పది ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు, భక్తుల సంఖ్య పెరిగితే మరిన్ని బస్సు సర్వీసులు పెంచుతామని తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సిఐటియు

పెనమలూరు: వైయస్సార్ తాడిగడప మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కృష్ణాజిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) కార్యదర్శి సుబ్రహ్మణ్యం కోరారు. గత రెండు సంవత్సరాలుగా బకాయి ఉన్న హెల్త్ అలవెన్స్ 6 వేలు, 2024 పండగ బోనస్ వెయ్యి రూపాయలు, 2023 డిసెంబర్ నెల నాటి సమ్మె కాలం జీతం కార్మికులకు రావాల్సి ఉందన్నారు. పోరంకి సిఐటియు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీల్లో సమస్యలను పరిష్కరించారని, తాడిగడప మున్సిపాలిటీలో పరిష్కరించకపోవడం అధికారుల నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. సిఐటియు పెనమలూరు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ ఇప్పటివరకు అనేక రాయబారాలు నడిపినప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. మున్సిపల్ కార్మికుల సమ్మెకు సిఐటియు మద్దతు ఇస్తుందన్నారు. ఈ సమావేశంలో తాడిగడప అధ్యక్షురాలు వై.సరళ, కార్యదర్శి ఏడుకొండలు, ఎస్కె కాసిం, రత్న కరుణ, బుజ్జులు, వెంకటరెడ్డి, సాంబయ్య, బిక్షాలు, కంచర్ల పద్మ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కెయులో ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వ విద్యాలయంలో చైతన్య విద్యాసంస్థలు ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఈ నెల 5, 6 తేదీలలో నిర్వహించిన మౌఖిక పరీక్ష, రాత పరీక్షల్లో విశ్వవిద్యాలయం కు చెందిన 66 మంది విద్యార్థులు ఎంపికయ్యారు.ఎంపికైన అభ్యర్థులకు ఉపకులపతి ఆచార్య కె రాంజీ, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష ల చేతుల మీదుగా నియామక పత్రాలు బుధవారం అందజేశారు. ఈ సందర్భముగా ఉపకులపతి ఆచార్య కె రాంజీ మాట్లాడుతూ భవిష్యత్‌లో పెద్ద ఎత్తున ప్రాంగణ ఎంపికలు జరగటానికి చర్యలు ప్రారంభించామన్నారు. విశ్వవిద్యాలయ ప్లేస్మెంట్ అండ్ ట్రైనింగ్ సమన్వయకర్త డాక్టర్ కిషోర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ డీన్ ఆచార్య వై కే సుందరకృష్ణ, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి పాల్గొన్నారు.

పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: మచిలీపట్నం మండలంలో తాళ్లపాలెం గ్రామంలో నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్, వ్యవసాయ శాఖ పర్యవేక్షణలో పంట కోత ప్రయోగం జరిగింది. బుధవారం సుబ్బారెడ్డి, యేసుదాసులకు చెందిన వేరుశెనగ పొలంలో పంటకోత ప్రయోగం ఎన్ఎస్ఎస్ఓ (నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్) నుండి సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ నీమ్ చంద్, మండల వ్యవసాయ అధికారి డి హారిక, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లపాలెం విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సాయి కిరణ్, మీనాక్షి మంగినపూడి విఏఏ కాసిం పాల్గొన్నారు.

నివాస గృహాల క్రమబద్ధీకరణకు చర్యలు : జెసి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూములలో నివాస గృహాలను క్రమబద్ధీకరణ చేయుట కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలీశర్మ అన్నారు. బుధవారం నగరంలోని కలెక్టర్ ఛాంబర్లో ఆమె విలేకరులతో మాట్లాడుతూ అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిలో 15-10-2019 తేదీ లోపు అర్జీదారు ఆక్రమణలో ఉండాలన్నారు. నివాస గృహము ఆర్‌సిసి కప్పు లేదా అస్బెస్టాస్ కప్పుచే నిర్మించియుండాలన్నారు. గతములో నివాస గృహములకు సంబంధించిన ఎటువంటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకములు గాని వారి కుటుంబ సభ్యులు పొందియుండకూడదన్నారు. కుటుంబంలోని మహిళ సభ్యురాలు మాత్రమే ఈ పథకమునకు అర్హురాలన్నారు. అర్జీదారులకుగానీ మరియు కుటుంబ సభ్యులకుగానీ ఏ ప్రాంతంలోను ఇండ్ల స్థలముగానీ, ఇల్లుగానీ ఉండరాదన్నారు.

టైలరింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఘంటసాల: మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలోని బీసీ, కాపు, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కులముల వారికి 21 సంవత్సరం నుంచి 50 సంవత్సరాలలోపు ఆసక్తి గల మహిళల నుంచి టైలరింగ్ యూనిట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడివో డి.సుబ్బారావు తెలిపారు. టైలరింగ్ శిక్షణ ఘంటసాలలో 45, 60, 90 రోజుల ఇవ్వబడునని, తదుపరి కుట్టు మిషన్లు ఇవ్వబడుతుందని, శిక్షణలో 75 శాతం ఫేషియల్ ద్వారా హాజరు కావాలని తెలిపారు. ఈ నెల 22వ తేదీ లోపు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులు శిక్షణ కాలంలో 75 శాతం అటెండెన్స్ ఉంటేనే లోన్లు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు.

యువతను మోసగిస్తున్న కూటమి ప్రభుత్వం

మాజీ మంత్రి పేర్ని నాని

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మోసపూరిత వాగ్దానాలతో అధికారం చేపట్టి రాష్ట్ర ప్రజలందరిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మోసం చేస్తున్నారని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు బకాయి ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్, మరియు వసతి దీవెన నిధులు వెంటనే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, మెడికల్ కాలేజ్‌ల ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వం చేస్తున్న అన్యాయాన్ని నిరసిస్తూ వైసిపి ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం పేర్ని మాట్లాడుతూ సంపద సృష్టిస్తాం రాష్ట్రాన్ని గాడిలో పెడతామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు ఆ మాటలను గాలికి వదిలేసి రాష్ట్ర ప్రజలపై ఎడాపెడా భారాలు మోపుతున్నారన్నారు. విద్యార్థులను చదువుకు దూరం చేయాలనే దురుద్దేశంతో కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఉప్పాల హారిక, మాజీ శాసనసభ్యులు సింహాద్రి రమేష్, కైలే అనిల్‌కుమార్, మచిలీపట్నం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి పేర్ని కృష్ణమూర్తి, పెడన ఇంచార్జి ఉప్పాల రాము, పెనమలూరు ఇంచార్జి దేవభక్తుని చక్రవర్తి, వైసిపి రాష్ట్ర డాక్టర్ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ డా.గోసుల శివ భరత్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డికె బాలాజీకి వినతిపత్రం అందజేశారు.

అపార జ్ఞాన సంపన్నుడు పార్ధసారధి

సంస్మరణ సభలో ఎంఎల్ఎ బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-మోపిదేవి: అపార జ్ఞాన సంపన్నుడు గొర్రెపాటి పార్థసారధి అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. బుధవారం మోపిదేవి మండలం పెద్దకళ్లేపల్లిలో గ్రామ ప్రముఖులు, దానశీలి పార్థసారధి సంస్మరణ సభ జరిగింది. పార్థసారధి చిత్రపటానికి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చదువుకున్న వాళ్లు కొంత పరిధిలోనే అధ్యయనం చేస్తారని చదువు రాని వాళ్లు తమ చుట్టూ ఏం జరుగుతుందో తెలుసుకోవాలని సంకల్పంతో ప్రపంచాన్నే చదివేస్తారని పార్థసారథి అలాంటి కోవకు చెందిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఎనిమిది పదుల వయసులో కూడా పిల్లలు హైదరాబాదులో సెటిల్ అయినా పెద్దకల్లేపల్లి గ్రామాన్ని వదలని ప్రకృతి ప్రేమికుడు పార్థసారథి అన్నారు. ఆయన మరణం అవనిగడ్డ నియోజకవర్గం మొత్తానికి ఒక తీరని లోటు అన్నారు. పార్థసారథి రచనలు పుస్తక రూపం తీసుకురావడానికి తన వంతు సహకారం అందిస్తామన్నారు ఆయనతో మాట్లాడుతుంటే గంటలు నిమిషాల్లో కరిగిపోతాయని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యార్లగడ్డ సోమశేఖర ప్రసాద్, మోపిదేవి మండల వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతారామాంజనేయులు, సర్పంచ్ అరజా సంధ్యారాణి, గ్రామ ప్రముఖులు అరజా కిరణ్ కాంత్, నీటి సంఘం అధ్యక్షులు గొర్రెపాటి దుర్గా నాగేశ్వరరావు, జనసేన పార్టీ నాయకులు తోట కృష్ణాంజనేయులు, బాదర్ల లోలాక్షు నాయుడు, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు పాల్గొన్నారు.


పార్ధసారధికి నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ మండలి

ఉద్యమాలు పోరాటాల ద్వారానే విధానాలు మార్పు

గెట్ టు గెదర్‌లో ఎంఎల్‌సిలు వెంకటేశ్వరరావు, లక్ష్మణరావు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వాల విధానాలు మారాలన్నా...పాలకుల మైండ్ సెట్‌ను మార్చాలన్నా ప్రజా పోరాటాలే మార్గమని ఎమ్మెల్సీలు ఐ వెంకటేశ్వరరావు, కెఎస్ లక్ష్మణరావు అన్నారు. ఇటీవల జరిగిన గుంటూరు, కష్ణాజిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు జరిగిన నేపథ్యంలో యుటిఎఫ్, ఇతర ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలతో గెట్ టు గెదర్ కార్యక్రమం బుధ వారం జరిగింది. ఈ కార్య క్రమానికి యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ సుందరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఐ వెంకటేశ్వరరావు, కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి, సిటింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తరుపున గడిచిన ఎన్నికల్లో గత రెండు మాసాల కాలంలో రెండు జిల్లాల పరిధిలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్స్, కార్మిక, ఇతర ప్రజాసంఘాలకు చెందిన వేలాది మంది నాయకులు, కార్యకర్తలు అలుపెరగకుండా శ్రమించారని అన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.సుందరయ్య, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతిపక్షం లేనప్పటికీ లక్ష్మణరావు ఎట్టి పరిస్థితుల్లో ఉండకూడదు , ప్రతిదీ ఎత్తిచూపిస్తారు అని ఓడించడానికి అనేక కుట్రలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ డివిజన్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ కళాధర్, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ హనోహర్, మధ్యతరగతి ఉద్యోగుల సంఘం నాయకులు విజయ ప్రకాష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లక్ష్మణరావు

జెండా ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతున్న కె.శ్రీదేవి

ఐద్వా ఆవిర్భావ దినోత్సవం

విజయవాడ : ఐద్వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాణిగారితోటలోని ముని అప్పలనాయుడు వీధిలో మహిళా సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు కె.శ్రీదేవీ పాల్గొని జెండా ఆవిష్కరించారు. శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి మాట్లాడారు. తూర్పు సిటీ సెక్రటేరియేట్ సభ్యులు చంద్రశేఖర్ మహిళల కోసం ఉచిత కుట్టుమిషన్ ప్రారంభిస్తామన్నారు. సాయంత్రం చదువుకున్న విద్యార్థుల కోసం ట్యూషన్ పాయింట్, ప్రతి మంగళవారం ఉచిత కంటి శిబిరం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముగింపు సభలో వై.కృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ నాయకురాలు రత్నమాల, వై.దుర్గ, టి.రమా, కోటిరెడ్డి, బసవయ్య వి.మోహన్‌రావు, కుమారి, దివ్య, వినీత, మహిళలు పాల్గొన్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలని వినతి

ప్రజాశక్తి తిరువూరు : గృహ నిర్మాణ సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చే స్తూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుకు బుధ వారం తిరువూరులోనే తన క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.రాష్ట్ర గహ నిర్మాణ సంస్థ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగా గత 19 సంవత్సరాలు నుండి విధులు నిర్వ హిస్తూ చాలీచాలని జీతంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యేకు వారు మొరపెట్టుకున్నారు. 18 సంవత్సరాల నుండి ఈసంస్థను నమ్ముకుని పనిచేస్తున్న వర్క్ ఇన్స్పెక్టర్లు, డిఇఓలు, ఐటి మేనజర్లు, ఇతర క్యాడర్ లలో రాష్ట్ర వ్యాప్తము గా 2600 మంది సిబ్బంది అవుట్ సోర్సింగ్ విధానంలో అతి తక్కువ జీతాలతో రూ.16,411 పనిచేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

స్త్రీ నిధి లోన్లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం: ఈలప్రోలు గ్రామములో ఈలప్రోలు గ్రామ సంఘము ప్రత్యేక సమావేశములో సెర్ప్ సిఈఓ, అడిషనల్ సి ఈ వో, స్త్రీనిది ఎమ్ డి మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ డిప పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎస్‌హెచ్‌జి సభ్యులతో సెర్ప్ సిఇఒ వాకాటి కరుణ ఇంటరాక్ట్ అయ్యారు. అడిషనల్ సి ఈ వో ఎస్ హెచ్ జి మొబైల్ బుక్ కీపింగ్, ఎస్ హెచ్ జి ఇన్ కమ్ యాప్ మరియు రానున్న రెండు నెలలలో ఎస్ హెచ్ జి సభ్యులు ఎటువంటి వ్యాపారాలు నిర్వహించాలో సభ్యులకు తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ డిఆర్ డిప వారు గ్రామ సంఘం రికార్డులు, ఎస్‌హెచ్‌జి పుస్తకాలను తనిఖీ చేశారు.

వైసిపి ఆధ్వర్యాన యువత పోరు

అడ్డుకున్న పోలీసులు
కలెక్టరేట్లోకి వెళ్లకుండా బ్యారికేడ్లు ఏర్పాటు
పోలీసులు, వైసిపి శ్రేణుల మధ్య వాగ్వాదం

ప్రజాశక్తి - విజయవాడ : విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని, విద్యాదీవెన, నిరుద్యోగ భతి ఇవ్వాలని కోరుతూ వైసిపి ఆధ్వర్యంలో బుధవారం విజయవాడలో యువత పోరు నిర్వహించారు. యువత పోరుకు విద్యార్థులు యువత, తల్లిదండ్రులు, మహిళలు తరలివచ్చారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు జిల్లా నలుమూలల నుంచి వేలాదిగా విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు తరలివచ్చారు. కోర్టుల సెంటర్‌లోని సీవీఆర్ స్కూల్ వద్ద నుంచి మ్యూజియం రోడ్డు గుండా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీసులు వారిని అడుగడుగునా అడ్డుకున్నారు. కలెక్టరేట్‌కు వెళ్లేమార్గం మ్యూజియం రోడ్డులో నాలుగు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. తరలివచ్చిన యువతను అడ్డుకున్నారు. వారిని వెనక్కి పంపే ప్రయత్నం చేశారు. దీంతో తోపులాట జరిగింది. కలెక్టరేట్ గేట్లు వేసి మరీ లోపలికి ఎవరిని వెళ్లకుండా అడ్డుకున్నారు. నాయకులను సైతం నిలిపివేయడంతో వాగ్వాదం జరిగింది. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్, మాజీ మంత్రులు జోగి రమేష్, వెలంపల్లి శ్రీనివాసరావు, మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, మొండితోక జగన్‌మోహన్‌రావు, నల్లగట్ల స్వామిదాజు, జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు తదితరులు కలెక్టరేట్‌కు చేరుకుని డీఆర్వో ఎం లక్ష్మీనరసింహంనకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మీ, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజా, బెల్లం దుర్గా, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు, పూనూరు గౌతంరెడ్డి, అడపా శేషు, షేక్ ఆసిఫ్, పోతిన వెంకట మహేష్, అవుతు శ్రీనివాసరెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. యువతపోరును ఉద్దేశించి వైసిపి నేతలు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విద్యార్థులు, నిరుద్యోగ యువత, మహిళలకు ఎన్నో హామీలు గుప్పించారన్నారు. నిరుద్యోగ భతి రూ. 3వేలు, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని, అమ్మకు వందనం పేరుతో ఇంట్లో ప్రతి ఒక్కరికి రూ.15వేల చొప్పున ఇస్తామని ఊదరగొట్టారన్నారు. కానీ అధికారంలోకి రాగానే వాటన్నింటిన తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఐదు త్రైమాసికలు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకుండా బకాయిపడిందన్నారు. ఫీజుల కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి చేస్తున్నాయన్నారు. విద్యార్థులు అవమానభారంతో ఈ రోజు రోడ్డెక్కాల్సి వచ్చిందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతోందన్నారు. విద్యార్థులను రోడ్డున పడేసిందన్నారు.

కలెక్టరేట్‌కు ర్యాలీగా వెళ్తున్న వైసిపి నేతలు

అర్హులందరికీ ఇళ్లు : ఆర్‌డిఒ బాలకృష్ణ

ప్రజాశక్తి - నందిగామ : స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా 2029 కల్లా 'అందరికీ గృహాలు' నందిగామ డివిజన్‌లో నిర్మించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చుతామని నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం నందిగామ ఆర్‌డిఒ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆర్‌డిఒ బాలకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్‌సి, ఎస్‌టి బిసి లబ్ధిదారులకు గృహ నిర్మాణం ప్రోత్సాహకాల కింద అదనపు ఆర్థిక సహాయం మంజూరు చేయడానికి జిఒ నెం.9 జారీ చేసిందన్నారు. సదరు జిఒ ప్రకారం ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ, గ్రామీణ) 1.0 అండ్ పిఎం జన్మాన్ పథకాల కింద ప్రభుత్వం మంజూరు చేసిన ఎస్‌సి, ఎస్‌టి, బిసిల లబ్ధిదారులకు యూనిట్ ఖర్చుకు అదనంగా ఎస్‌సి, బిసి లబ్ధిదారులకు రూ.50వేలు ఎస్‌టి లబ్ధిదారులకు రూ.75వేలు పివిజిటి లబ్ధిదారులకు రూ.లక్ష అదనపు ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. నందిగామ డివిజన్‌లో 2,794 గృహ నిర్మాణ లబ్ధిదారులను గుర్తించినట్లు తెలిపారు. నందిగామ తహశీల్దారు సురేష్, హౌసింగ్ డిఇ శివాజీ, ఎఇలు వెంకటేశ్వరరావు, ప్రసాద్, సాయి పాల్గొన్నారు.

17 మంది బైండోవర్

ప్రజాశక్తి - విస్సన్నపేట : తిరువూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నవోదయంలో భాగంగా విస్సన్నపేట మండలంలోని విస్సన్నపేటలో బుధవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వి.కృష్ణవేణి ఎస్సై, సిబ్బంది పాల్గొన్నారు. వేమిరెడ్డిపల్లి తండాలోని పాత ముద్దాయిలు (17) మందిని మండల తహశీల్దార్ కె.లక్ష్మీ కళ్యాణి వద్ద బైండోవర్ చేశారు.

పాఠశాలలో భోజనం తనిఖీ

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలంలోని నాగులూరు గ్రామంలో ఎంపి ఎలిమెంటరీ స్కూల్ జిల్లా పరిషత్తు హైస్కూల్‌లోని మధ్యాహ్నం భోజన పథకాన్ని తహశీల్దారు జె.సుశీలదేవి తనిఖీ చేశారు. పాత నాగులూరులోని 3 చౌక ధరల దుకాణాలను, 2 అంగన్వాడీ సెంటర్లను విజిట్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చూపిస్తున్న పి4 గృహ సర్వేను కూడా విజిట్ చేశారు. సదరు తనిఖీల్లో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంధం పుల్లయ్య, విఆర్‌ఒ ఎం. వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని గూడవల్లి పంచాయతీ పరిధి లో ఇంటింటికి చెత్త బుట్టల పంపిణి కార్యక్రమం చేయడం జరిగింది. తడి చెత్త అకుపచ్చ డబ్బాలో, పొడి చెత్తను బ్లూ డబ్బాలో ప్రమాదకరమైన చెత్తను ఎర్ర డబ్బాలో వేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొలుసు సముద్రవేణి, మండల ఇఒపిఆర్‌డి ఎం.వి.ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి ఎం.చింతలమ్మ, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి విరాళం

ప్రజాశక్తి - వత్సవాయి : మండల కేంద్రమైన పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానానికి నిత్యాన్నదానం పథకానికి గుంటూరుకు చెందిన కటకం శెట్టి బాల సైదులు రూ.25 వేలు విరాళంగా సమర్పించారు. దర్శనానికి వచ్చిన ఆయన ఆలయ అధికారులకు విరాళం అందజేశారు. అనంతరం దాతను వేద పండితులు ఆశీర్వదించగా శేషవస్త్రం, తీర్థ ప్రసాదంతో సత్కరించారు.

వాగ్దేవి కళాశాలలో క్యాంపస్ ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వాగ్దేవి మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ ప్లేస్మెంట్ డ్రైవ్ లో 50 మంది డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థినులు ఏ జి ఎస్ హెల్త్ మల్టి నేషనల్ కంపెనీలో మెడికల్ కోడింగ్ సాఫ్ట్వేర్లుగా సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ వివరించారు. 80 మంది విద్యార్థులు హాజరుకాగా 50 మంది రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు ప్యాకేజీలో సెలెక్ట్ అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ సరిత పాల్గొన్నారు.

మక్కపేట గ్రామపంచాయతీ

ది 15.3.2025

ఎన్టీఆర్ జిల్లా, వత్సవాయి మండలం మక్కపేట గ్రామపంచాయతీ పరిధి లో కాంట్రాక్టు లేబర్,పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు 01-04-2025, నుండి31-03-2026 వరకు షీల్డ్ టెండర్లు కోరబడుచున్నవి. 15-03-2025 తేదీన ఉదయం10 గంటల నుండి మధ్యాహ్నం12 గంటల వరకు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గాని, లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని షీల్డ్ సెటెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 3 గం.లకు గంటలకు హాజరై టెండర్లు దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనకు లోబడి టెండర్లు దాఖలు చేయబడును. ఇతర వివరాలు కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పని చేయు వేళ యందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకోగలరు.

వ.నెం.	పని వివరములు	కాలపరిమితి	ధరావత్తు
1.	పారిశుద్ధ్య నిర్వహణకు స్వీపర్లు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
2,	మంచినీటి సరఫరా నిర్వహణకు, కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-
3.	వీధి దీపాల నిర్వహణకు అండ్ ఎలక్ట్రీషియన్ కావలసిన వ్యక్తులు:1	1-04-2025 నుండి 31-03-2026 వరకు	1000/-

గమనిక: గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును,
పంచాయతీ నిధుల నిల్వను బట్టి పేమెంట్ చేయబడును.
టెండర్లు స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు గ్రామపంచాయతీకి అధికారం కలదు.

మల్లెల శివప్రసాద్
గ్రామ సర్పంచి, మక్కపేట
వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్‌జిల్లా.

పి.గోపికృష్ణ
పంచాయతీ కార్యదర్శి
గ్రామ పంచాయతీ మక్కపేట

గ్రామ పంచాయతి కార్యాలయము, పెదపులిపాక
పెనమలూరు మండలం
టెండరు ప్రకటన

ఆర్‌ఓసి నెం:01/2025 **తేదీ. 10.03.2025**

కృష్ణాజిల్లా, పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామ పంచాయతీ నందు 01.04.2025 నుండి 31.03.2026 వరకు అనగా ఒక సంవత్సర కాలము ఈ దిగువ తెలిపిన సిబ్బంది సేవలను కాంట్రాక్ట్ లేబర్ పద్ధతిపై పనిచేయుటకు ది.17.03.2025 వ తేదీన మధ్యాహ్నం 01.00 గంట వరకు సీల్డ్ టెండర్లు పంచాయితీ కార్యదర్శిచే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 04.00 గంటలకు టెండరు దారుల సమక్షంలో టెండర్లు తెరువబడును.

వ.నెం.	పని వివరము	పనికాలము	ధరావత్తు
1.	వీధులు శుభ్రపరచుటకు 18 మంది - వ్యక్తుల సేవలు (స్వీపర్లు)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
2.	ట్రాక్టర్ కం వాటర్ ట్యాంకర్ డ్రైవర్ 1 - వ్యక్తి సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
3.	వీధి దీపములు రిపేర్లు స్విచ్ బోర్డు ఆపరేటర్ 1-వ్యక్తి సేవలు (ఎలక్ట్రీషియన్)	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-
4.	బిల్లుల వసూల నిమిత్తం 2 -వ్యక్తుల సేవలు	01.04.2025 నుండి 31.03.2026 వరకు	రూ. 1000/-

గమనిక: 1. గతంలో అనుభవం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును. పంచాయితీ నిధుల లభ్యతను బట్టి వేతనం చెల్లింపు. టెండర్లు నిర్వహించుటకు లేదా రద్దుచేటుకు పంచాయతీ వారికి పూర్తి అధికారం కలదు.

శ్రీ గుంటూరు శ్రీనివాస చౌదరి
సర్పంచ్
గ్రామపంచాయతీ, పెదపులిపాక
పెనమలూరు (మం)

సం// ఓగిరాల తిరుమల వెంకట రత్నం
గ్రామ పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ, పెదపులిపాక
పెనమలూరు (మం)

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

మరింత మెరుగ్గా రెవెన్యూ సేవలు : కలెక్టర్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)
రెవెన్యూ అంశాలపై పట్టు పెంచుకొని మరింత మెరుగైన పనితీరు కనపర్చాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డిఆర్‌ఓ కె.చంద్రశేఖరరావు, కెఆర్‌ఆర్‌సి శ్రీదేవిలతో కలిసి రెవెన్యూ అధికారుల సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్‌ఎస్) పురోగతి, రీ సర్వే, గ్రామ వార్డు సచివాలయాల సేవలు, మీ భూమి మ్యుటేషన్స్ , కోర్టు కేసుల పరిష్కారం, తదితర రెవెన్యూ అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని ప్రజల నుండి అందే అర్జీలను నాణ్యతా ప్రమాణాలు విధిగా పాటించి సకాలంలో పరిష్కరించాలన్నారు. జిల్లాలో మొత్తం 8091 అర్జీలు అందగా 1248 అర్జీలు ఇంకను అపరిష్కృతంగా ఉన్నాయని, అందులో మచిలీపట్నంలో 300, గుడివాడలో 273, ఉయ్యూరు డివిజన్లో 675 అర్జీలు ఉన్నాయన్నారు. వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. జిల్లాలో మొత్తం 475 రీఓపెన్ అర్జీలు ఉన్నాయని వాటిపై ప్రత్యేక దృష్టి సారించి సంబంధిత అర్జీదారులకు నోటీసులు ఇచ్చి సరిగా విచారణ జరిపి సజావుగా పరిష్కరించాలన్నారు. ఎఫ్ఎంబిలోని హద్దులకు, భూమిపైన వాస్తవంగా ఉన్న హద్దులకు సరిపోలిస్తే అవనిగడ్డ, మోపిదేవి మండలాల్లో తేడాలు కనిపిస్తున్నాయని ఆ విధంగా ఏమైనా తేడాలు ఉంటే ఒకసారి వ్యక్తిగతంగా మరలా గమనించాలన్నారు. సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులకు సంబంధించి 4,877 అర్జీలు అందాయని వాటిలో ఇంకను 395 పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ నెల 24, 25 తేదీల్లో జిల్లా కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనున్న దృష్ట్యా ఆలోగా వాటిని పరిష్కరించాలన్నారు. సచివాలయంలో కార్యదర్శులు ఏ సమయంలో అందుబాటులో ఉంటున్నారో ప్రజలకు తెలియక ఇబ్బంది పడుతున్నారని వారికి తెలిసేలా ఏర్పాట్లు సజావుగా చేయాలన్నారు. ఈ సమావేశంలో మచిలీపట్నం గుడివాడ ఉయ్యూరు ఆర్డీవోలు స్వాతి, బాలసుబ్రమణ్యం, హేల షరూన్, సర్వే భూ రికార్డుల ఏడి జోసెఫ్, కలెక్టరేట్ ఏఓ ఆంజనేయ ప్రసాద్, పలువురు తహసీల్దార్ లు, మండల సర్వేయర్లు తదితర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

రుద్రపాటి కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి - మోపిదేవి: టీడీపీ నేత కుటుంబాన్ని అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పరామర్శించారు. మోపిదేవి మండలం పెదప్రోలు శివారు కప్తానుపాలెం ఎస్సీ కాలనీలో ఇటీవల టీడీపీ సీనియర్ నాయకులు రుద్రపాటి వెంకటేశ్వరరావు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను వెంకట్రామ్ పరామర్శించారు. మోపిదేవిలో ఫౌండ్రీ వెంకటేశ్వరరావుగా అందరితో కలిసి మెలిసి పనిచేసే మనస్తత్వం ఉన్న వెంకటేశ్వరావు మరణం తీరని లోటు అన్నారు. ఆయన వెంట సర్పంచ్ పొలిమెట్ల ఏసుబాబు, టిడిపి నాయకులు దోకిపర్తి బాలకోటేశ్వరరావు జనసేన పార్టీ మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, అన్నవరెడ్డి వెంకటస్వామి కే.కొత్తపాలెం గ్రామ అధ్యక్షులు మత్తి వంశీ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గన్నవరం: షుగర్ వ్యాధి ఉన్నవాళ్లు 15 రోజులకు ఒకసారి షుగర్ వ్యాధి టెస్ట్ చేయించుకోవాలని మణిపాల్ డాక్టర్ శివరామకృష్ణయ్య అన్నారు. బుధవారం గన్నవరం బుద్ధవరం రోడ్లో ఉన్న రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనమునందు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మణిపాల్ డాక్టర్లు ,బీటీ షుగర్ ఎకో టెస్ట్ క్యాన్సర్ 78 టెస్టులు నిర్వహించారు. అగర్వాల్ కంటి వైద్య డాక్టర్లు 89 మంది కంటి పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అవుటుపల్లి మోహన్ రావు కార్యదర్శి ఆదాం వల్లి సాహెబ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు పెద్ది వెంకటరత్నం, సూర్యనారాయణ వెంకటేశ్వరరావు డాక్టర్లు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

వైసిపినే విద్యార్థులను మోసం చేసింది : టిడిపి

ప్రజాశక్తి-గన్నవరం: యువత సమస్యలపై పోరుబాట చేసే హక్కు వైసిపికి లేదని తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి కొసరాజు సాయిరాం అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా విద్యార్థులను మోసం చేసింది జగన్ అన్నారు. వైఎస్సార్ తీసుకొచ్చిన ఫీజు రీఎంబర్స్‌మెంటు పథకాన్ని రద్దు చేశారని తెలిపారు. విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న వైసిపి ఇప్పుడు విద్యార్థులకు న్యాయం చేయమని పిలుపునివ్వడం హాస్యాస్పదమన్నారు. పాత ఫీజు రీయింబర్స్ విధానం ద్వారా రూ.780 కోట్లు పైగా బకాయిలను విడుదల చేసిన ఘనత విద్యాశాఖ మంత్రి లోకేష్‌కు దక్కుతుందన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని నివారించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పర్యావరణాన్ని కాపాడాలని గ్రామాలలో సర్వే నిర్వహించి పరిశుభ్రత పాటించాలని ఉయ్యూరు డివిజనల్ పంచాయతీరాజ్ ఆఫీసర్ రాజేష్ అన్నారు. బుధవారం మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో సమస్యలు లేకుండా చూడాలన్నారు. వేసవికాలం తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు తాళ్లూరు వెంకటరమణ ప్రసాద్, రమేష్, లక్ష్మి, అశ్విని, స్వామి పాల్గొన్నారు.

మామిడి రైతుకు సబ్సిడీపై కవర్లు

ప్రజాశక్తి-మోపిదేవి: కృష్ణా నది పరివాహక ప్రాంతం లంక భూముల్లో విస్తారంగా ఉన్న మామిడి తోటల రైతులకు మంచి దిగుబడి అధిక లాభాలు సాధించేందుకు సబ్సిడీపై మామిడికాయలకు రక్షణ కవర్లు అందిస్తున్నామని అవనిగడ్డ ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ పేర్కొన్నారు. బుధవారం మోపిదేవి లంకలో రైతులతో కలిసి మామిడి తోటను పరిశీలించారు. కవరు తొడిగిన మామిడికాయలు తెగుళ్ళ బారిన పడకుండా మంచి నాణ్యంగా చూడ్డానికి ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. కాయ తొలుచు పురుగు కూడా కవర్ల రక్షణగా ఉండటం వలన నష్టం చేయలేదన్నారు. ఒకహెక్టారుకు పదివేల కవర్లు అందిస్తున్నామని రైతు కవరు కి రెండు రూపాయలు చెల్లించాల్సి ఉండగా ఒక రూపాయి ప్రభుత్వం భరిస్తూ రైతుల నుండి ఒక రూపాయి వసూలు చేస్తూ హెక్టార్‌కు పది వేల రూపాయలు సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. **అవనిగడ్డ:** మామిడి రైతులకు సబ్సిడీ ద్వారా మ్యాంగో కవర్లు పంపిణీ చేయనున్నట్లు అవనిగడ్డ సబ్ డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి ఎన్ రమేష్ తెలిపారు.

బుధవారం ఆయన మామిడి తోటలను పరిశీలించి విలేకరులతో మాట్లాడారు. హెక్టారుకు పది వేల కవర్ల చొప్పున అందజేయడం జరుగుతుందని ఇందులో ఒక్కో కవరు రెండు రూపాయలు చొప్పున అందజేయడంతో పాటు రూ ఒక రూపాయి సబ్సిడీ లభిస్తుందన్నారు రైతులు ఈ నెల 25వ తేదీ లోపు దగ్గరలో ఉన్న వ్యవసాయ శాఖ అధికారులను గాని ఉద్యానవన శాఖ అధికారులను గాని సంప్రదించి సబ్సిడీ ద్వారా కవర్లు పొందవచ్చునని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ: అవనిగడ్డలోని కోర్టు సెంటర్ వద్ద గల చైల్డ్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయం వద్ద చలివేంద్రాన్ని ఫైర్ స్టేషన్ అధికారి ప్రసాద్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సెక్రటరీ దివిలేలా కృష్ణ, సభ్యులు బండే శ్రీను, మోపిదేవి శ్రీనివాసరావు, రేపల్లె మురళీధర్, నీలకంఠం రామ్మోహన్రావు పాల్గొన్నారు.

మాజీ ఎంపి బొడ్డేపల్లి జయంతి

ప్రజాశక్తి-గుడివాడ : స్థానిక బైపాస్ రోడ్డులోని యలవర్తి అపార్ట్మెంట్లో కళింగ ఐక్య సేవా సంఘం ఆధ్వర్యంలో బుధవారం మాజీ పార్లమెంటు సభ్యులు బొడ్డేపల్లి రాజగోపాలరావు 102వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రాజగోపాలరావు చిత్రపటానికి కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ మజ్జాడ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు గున అప్పారావు రచించిన రాజ బహుదూర్ అన్నెపు పరుశ రాం పాత్రో జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కళింగ ఐక్య సేవా సంఘం గౌరవాధ్యక్షులు సూర నరసింహారావు, తమ్మినేని రామ్మోహన్‌రావు, సూర అక్కారావు, ఆగస్తి రాము, బెండి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిఇడి రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: కృష్ణా విశ్వవిద్యాలయ పరిధిలో అనుబంధ కళాశాలలకు సంబంధించి బీఈడీ రెండవ సెమిస్టర్ మరియు స్పెషల్ బీఈడీ రెండవ సెమిస్ ఫలితాలను కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాల మేరకు బుధవారం విడుదల చేయడం జరిగినదని పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీర బ్రహ్మచారి తెలిపారు. 1348 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా 1118 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణ శాతం 82.94 అని పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వి.బ్రహ్మచారి తెలిపారు. పునఃమూల్యాంకనం కొరకు దరఖాస్తు చేసుకోనేవారు ఈ నెల 25వ తేదీలోపు వెబ్సైట్లో సూచించిన రుసుమును చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చని, పునః మూల్యాంకన పూర్తి వివరాలను www.kru.ac.in వెబ్‌సైట్‌లో పొందుపరచినట్లు వీర బ్రహ్మచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, పరీక్ష సిబ్బంది పాల్గొన్నారు.

కనకదుర్గమ్మ ఆలయ పునఃప్రతిష్ట

ప్రజాశక్తి-అవనిగడ్డ: మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయ పున ప్రతిష్ట, విగ్రహ శిఖర ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ విజయలక్ష్మి దంపతులు పాల్గొని అమ్మవారి విగ్రహ ప్రతిష్ట శిఖర ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా శిఖర ప్రతిష్ట జీవ ధ్వజస్తంభ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం యాగశాలలో మహా పూర్ణాహుతి సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి గురుమూర్తి తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ దేవన బోయిన వెంకటేశ్వరరావు నియోజకవర్గ యువ నాయకులు మండ లి వెంకట్ రామ్

పాల్గొనగా అతిధు లను గ్రామ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు ఆలయ పెద్దలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండలి కృష్ణారావు (బాబు), గ్రామ ప్రముఖులు మండలి రామ్మోహనరావు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌తో పొంచి ఉన్న ప్రమాదం

ప్రజాశక్తి-గుడివాడ : మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రమాదం పొంచి ఉందని సిపిఎం గుడివాడ మండల కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి అన్నారు. గుడివాడ పట్టణంలోని కెటిఆర్ రైల్వేగేటు వద్ద మంచినీటి పైపులైన్‌కి సంబంధించిన మ్యాన్‌హోల్‌ను మున్సిపల్ సిబ్బంది తెరిచి ఉంచడాన్ని ఆయన గమనించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతుండటంతో ట్రాఫిక్‌ను కెటిఆర్ గేటు వైపు మళ్లించడం జరిగిందన్నారు. గేటు దగ్గర ఉన్న మంచినీటి పైపులైన్‌కు సంబంధించి మ్యాన్‌హోల్‌ను మున్సిపల్ అధికారులు మూయకపోవడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మ్యాన్‌హోల్‌పై మూత విరిగిపోవడం వల్ల అధికారులకు కనీస బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా వదిలివేశారని, తక్షణమే మ్యాన్‌హోల్‌పై మూత ఏర్పాటు చేయాలని కోరారు. నిత్యం రద్దీ ఎక్కువగా ఉండే ఈ రూట్‌లో అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించడం దారుణమన్నారు. వెంటనే అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై మూతను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు.

చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లా హోంగార్డ్స్ విభాగంలో విధులు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ, రహదారి ప్రమాదంలో మరణించిన హోంగార్డ్ కుటుంబ సభ్యులకు హోమ్ గార్డ్స్ వద్దే కాంట్రిబ్యూషన్ నుండి సేకరించిన మొత్తాన్ని చెక్ రూపంలో జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, ఏఆర్ అడిషనల్ ఎస్పి బి.సత్యనారాయణ, ఆర్ఐ సతీష్‌కుమార్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా, ఏ రకమైన ఇబ్బందులు ఎదురైనా ధైర్యంగా తమ దృష్టికి తీసుకురావాలని, మీరు ఎప్పటికీ పోలీస్ కుటుంబ సభ్యులేనని, పోలీస్ శాఖ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

'డ్రైనేజీల్లో పూడిక తీయించాలి'

ప్రజాశక్తి-బంటుమిల్లి: బంటుమిల్లి మండలంలోని డ్రైనేజీల్లో పూడికలు తీయించాలని ఏపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నాయకులు విలేకరులతో మాట్లాడుతూ బంటుమిల్లి మెయిన్ కాలువలకు మరమ్మతుల కోసం దాల్వాకు అనుమతి ఇవ్వలేదన్నారు. డ్రైనేజ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలంలో సముద్ర తీరం కావడం వల్ల అపరాలు దెబ్బతిన్నాయని, రైతులకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పెదపట్నం పంటకాలువలోకి ఉప్పునీరు ప్రవాహాన్ని కట్టడి చేయాలన్నారు. ఈ సమావేశంలో గౌరిశెట్టి నాగేశ్వరావు, అజయ్ ఘోష్, మలిశెట్టి శివరామ ప్రసాద్, పట్టపు యేసుబాబు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకుల శుభ్రతకు ప్రాధాన్యత : కలెక్టర్

అంబారుపేట గ్రామంలో బోరు పంపు నీటిని తాగుతున్న కలెక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - నందిగామ : జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య ఉండకూడదని రక్షిత తాగునీటి పథకాల ట్యాంకుల పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ నందిగామ నియోజకవర్గంలో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేశారు. గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారం లక్ష్యంగా విస్తృతంగా పర్యటించారు. అంబారుపేటలో రక్షిత మంచినీటి పథకం ట్యాంకును పరిశీలించారు. ట్యాంకులను ఎన్ని రోజులకు ఒకసారి శుభ్రం చేస్తున్నారని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ప్రశ్నించారు. ప్రజారోగ్య భద్రతతో ముడిపడియున్నందున తప్పనిసరిగా ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. గ్రామంలోని బోరును పరిశీలించి, నీటిని తాగి పరిశీలించారు. అనంతరం మండలంలోని అడవిరావులపాడు గ్రామంలో పర్యటించారు. గ్రామంలోని రక్షిత మంచినీటి పథకం ట్యాంకులను పరిశీలించారు. నీటి వనరులకు సంబంధించి ఫ్లషింగ్ లేదా పూడికతీత, బోరుబావులు, ఇతర బావులను లోతు చేయడం వంటి పనులు ఇంకా ఏవైనా పెండింగ్ ఉంటే యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, నీటి సరఫరాకు ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. నీటి ఎద్దడి ఉన్న ఆవాసాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

అనాసాగరం రైతుల సమస్యను పరిష్కరించండి : రైతులు

నందిగామ పురపాలక సంఘం శివారు అనాసాగరం గ్రామ రైతులు కలెక్టర్‌ను కలిసి వరి పంటకు సాగునీటి విడుదలకు విజ్ఞప్తి చేశారు. నవాబుపేట చెరువు కింద తమ గ్రామానికి చెందిన సుమారు 150 ఎకరాల్లో వరి పంట వేశామని, ప్రస్తుతం పంట పొట్ట దశలో ఉండగా చెరువు నుండి నీళ్లు వదలడం లేదని తెలిపారు. కాకుల పొన్నవరం నుంచి శనగపాడు సప్లయ్ ఛానల్ ద్వారా సరఫరా నిలిచిపోవడం, మునేరులో చుక్కనీరు లేకపోవడం తదితరాల వల్ల మరో 400 ఎకరాలకు నీటి సమస్య ఏర్పడిందని వివరించారు. స్పందించిన కలెక్టర్ ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి అనాసాగరం గ్రామ రైతుల సమస్యలను యుద్ధప్రాతి పదికన పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ లక్ష్మీశ వెంట నందిగామ ఆర్‌డిఒ కె.బాలకృష్ణ, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ విద్యాసాగర్, నందిగామ తహశీల్దార్ ఎన్.సురేష్, ఎంపిడిఒ శ్రీనివాసరావు, స్థానిక అధికారులు, కూటమి నాయకులు తదితరులు ఉన్నారు.

మెబాజ్‌లో వివాహ కలెక్షన్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మెబాజ్ షోరూంలో ప్రత్యేకంగా ఎత్నిక్ ఫ్యాషన్ దుస్తులతో పాటు వివాహ కలెక్షన్‌ను ప్రారంభించినట్లు షోరూం అధినేతలు సునీల్ నెక్కంటి, సింధు నెక్కంట్ తెలిపారు. బెంజ్ సర్కిల్ వద్ద గల మిబాజ్ షోరూంలో వివాహ కలెక్షన్‌ను బుధవారం ఉదయం ప్రముఖ మోడల్స్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూం నిర్వాహకులు సునీల్ మాట్లాడుతూ డిజైనర్ వెడ్డింగ్ వస్త్రాలను అందించడంలో మెబాక్‌కు ప్రత్యేకత ఉందని అన్నారు. ప్రస్తుతం వివాహాది, శుభ కార్యాలు సందర్భంగా ప్రతి ఒక్కరూ వారు కోరుకున్న డిజైన్స్ అందించాలనే ఉద్దేశ్యంతో వివాహ వస్త్ర శ్రేణి ప్రారంభించినట్లు తెలిపారు. పురుషులు, మహిళలు వారి అవసరాలకు అను గుణంగా వారికి నచ్చిన వస్త్రాలను అందిస్తున్నామని అన్నారు.

అమెజాన్ 'ఎలివేట్ హర్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, అమెజాన్ ఇండియా 'అమెజాన్ ఎలివేట్ హర్ 2025' కార్యక్రమాన్ని ప్రారంభించిందని సంస్థ ఇంఛార్జి కె . కరుణ ఒక ప్రకటనలో తెలిపారు.. ఈ ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం థీమ్ 'యాక్సిలరేట్ యాక్షన్'కు అనుబంధంగా మెంటర్‌షిప్, కెరీర్ అభివద్ధి అవకాశాల ద్వారా మహిళలను శక్తివంతం చేసేందుకు ఈ కార్యక్రమం రూపొందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కీలకమైన అంశమైన స్పీడ్ మెంటరింగ్ సెషన్ లో విభిన్న నేపథ్యాలకు చెందిన 100కు పైగా మహిళలు సంభాషణలలో పాల్గొన్నారని తెలిపారు.

శిశువుల చర్మ సంరక్షణపై అవగాహన

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : శిశువుల చర్మ సంరక్షణపై ఒండర్ ల్యాబ్స్ పేరుతో జాన్సన్ బేబీ కేర్ సంస్థ అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు సంస్థ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ దిలీప్ త్రిపాటి తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. శిశువుల చర్మానికి సంబంధించిన శాస్త్రీయత, మొదటి రోజు నుండి శిశువుల చర్మ సంరక్షణలో జాన్సన్ బేబీ ఏ విధమైన ఫార్ములా ఉందో తెలియజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తిలు, నిపుణులు పలువురు ప్రముఖులు పాల్గొన్నారని తెలిపారు. జాన్సన్ బేబీ ప్రొడక్టుల తయారీ గురించి, అత్యంత జాగ్రత్తగా ఎంపిక చేసే ముడి పదార్థాల గురించి తెలియజేసినట్లు చెప్పారు.

జెప్టో సూపర్‌సేవర్ నూతన ప్రచారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : వేగంగా అభివృద్ధి చెందుతున్న శీఘ్ర వాణిజ్య వేదిక అయిన జెప్టో తన సూపర్‌సేవర్ ప్రచారాన్ని ఆవిష్కరించింది. ఇందులో సూపర్ స్టార్ ఎన్‌టిఆర్ ఈ ప్రచారం జెప్టోపై అమ్మకందారులచే నిర్వహించబడిన అజేయమైన ధరలను హైలైట్ చేస్తుందని జెప్టోలోని చీఫ్ బ్రాండ్, కల్చర్ ఆఫీసర్ చందన్ మెండిరాట్టా చెప్పారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. జెప్టో పొదుపు ఈ ప్రచారం వేగవంతమైన స్మార్ట్ షాపింగ్ ఉత్సాహాన్ని రేకెత్తిస్తుందన్నారు.

చేతివృత్తులు, చిన్న వ్యాపారుల సాధికారతకు వర్క్‌షాప్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, చిన్న వ్యాపారాలు చేతివత్తులవారికి తగిన సాధికారిత అందించటం పట్ల తన నిబద్ధతను మరింతగా వెల్లడిస్తూ నగరంలో ఒక వర్క్‌షాప్‌ను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్ ఈ ప్రాంతంలోని మహిళా స్వయం సహాయక బందాలు, వ్యవస్థాపకులు, మహిళా విద్యార్థులలో వ్యవ స్థాపకత డిజిటల్ చేరికను పెంపొందించడానికి కీలక వేదికగా పనిచేయడం లక్ష్యంగా పెట్టుకుందని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ చీఫ్ కార్పోరేట్ అఫైర్స్ ఆఫీసర్ రజనీష్ కుమార్ తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ వర్క్‌షాప్‌లో మహిళా వ్యవస్థాపకులు, స్వయం సహాయక బృందాలు విద్యార్థులు సహా 70 మందికి పైగా అభ్యర్థులు పాల్గొన్నారు.

మూడోసారి విజయవంతంగా కిడ్నీ మార్పిడి

ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి శరత్ బాబు

వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు శరత్ బాబు

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : నగరంలోని శరత్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ఒకే మహిళకు మూడోసారి కిడ్నీ మార్పిడి అవసరం కాగా.. ప్రఖ్యాత నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి.శరత్ బాబు నేతృత్వంలోని వైద్య నిపుణులు అన్ని సంక్లిష్టతలను అధిగమించి కిడ్నీ మార్పిడి చికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు. అత్యంత అరుదైన ఈ చికిత్సకు సంబంధించిన వివరాలను తెలియజేసేందుకు బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. సూర్యారావుపేటలోని శరత్స్ ఇనిస్టిట్యూట్ నందు జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ జి.శరత్ బాబు మాట్లాడుతూ 'నందిగామ ప్రాంతానికి చెందిన 30 ఏళ్ల వయసు మహిళకు ఇటీవల కిడ్నీ మార్పిడి చికిత్స నిర్వహించాం. గతంలో ఈ మహిళకు రెండు సార్లు కిడ్నీ మార్చగా మరోసారి కిడ్నీ విఫలం కావడంతో ట్రాన్స్‌ప్లాంటేషన్ అవసరమైంది. మొదటిసారి తల్లి, రెండోసారి భర్త కిడ్నీ దానం చేయగా.. ఇప్పుడు పేషెంట్ తండ్రి కిడ్నీ దానం చేశారన్నారు. కిడ్నీ మార్పిడి చికిత్స అనంతరం కోలుకుంటున్న పేషెంటును డిశ్చార్జి చేస్తున్నామని డాక్టర్ శరత్ బాబు వివరించారు. పేషెంట్ మాట్లాడుతూ మూడోసారి కిడ్నీ మార్పిడి చేయించుకుంటున్న తనకు డాక్టర్ శరత్ బాబు అద్భుత వైద్యం అందించడమే కాకుండా, అవసరమైన మనోధైర్యాన్ని కూడా ఇచ్చారని అన్నారు. ఈ సమావేశంలో శరత్స్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ జి.వెంకట్రావు, డాక్టర్ జి.ప్రశాంతి, డాక్టర్ ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే ఛాంప్‌గా శ్రీనిధి విద్యార్థులు

ప్రజాశక్తి - తిరువూరు : జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్‌లో తిరువూరు శ్రీనిధి స్కూల్ విద్యార్థులు పథకాల ప్రభంజనం సృష్టించారు. జవహర్ లాల్ నెహ్రూ మెమోరియల్ ఆల్ ఇండియా అండ్ సైదుల్ కరాటే స్కూల్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా చిలకలూ రిపేటలో, ఖమ్మం పట్టణంలో జాతీయస్థాయి కరాటే ఛాంపియన్షిప్ పోటీలు జరిగాయి. ఈ రెండు పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు రేవంత్ డిఫెన్స్ స్కూల్ నేతత్వంలో కట్టా, కమిటీ వివిధ భాగాల్లో తమ ప్రతిభ కనబ రిచి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు ప్రిన్సిపల్ అర్. వెంకటనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో బుధవారం విజేతలను, కరాటే ఏపీ చీఫ్ మరకాల రేవంత్ కుమార్ ను ప్రిన్సిపాల్ తో పాటు పాఠశాల కరస్పాండెంట్ ముత్యాల కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్, పద్మావతి, ఉపాధ్యా యిని, ఉపాధ్యాయులు అభినందించారు.

హ్యాండ్‌బాల్‌లో కెబిఎన్ విద్యార్థిని 'సత్య' ప్రతిభ

క్రీడాకారిణి సత్యను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నగరంలోని కెబిఎన్ కళాశాలలో బి.కాం మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని బి.సత్య (మహిళా హ్యాండ్ బాల్ విభాగంలో) రాష్ట్ర ఉత్తమ మహిళా క్రీడాకారిణిగా ఎంపికైనందుకు ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు కె.బి.ఎన్ కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో శ్రీనివాసు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళాదినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సత్యపురస్కారం అందుకున్నట్లు చెప్పారు. విద్యార్థులకు చక్కటి శిక్షణ ఇస్తున్న కళాశాల వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ మహిళా హ్యాండ్ బాల్ విభాగంలో తమ విద్యార్థి బి.సత్య యూనివర్శిటీ, రాష్ట్ర స్థాయిలతో పాటు జాతీయస్థాయిలోనూ ఉత్తమ క్రీడాకారిణిగా అనేక విజయాలు సాధించిందన్నారు. కార్యక్రమలో వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, డాక్టర్ కె.రామకృష్ణ సభలో పాల్గొని విద్యార్థిని సత్యను అభినందించారు.

పని భారం తగ్గించాలని వినతి

ప్రజాశక్తి - చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్‌వి.నాంచారయ్యకు మండలంలో ఉన్న పంచాయతీ కార్యదర్శులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి ఎం.సాయిరాం మాట్లాడుతూ సచివాలయం సర్వేలు మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, మిస్సింగ్ ఎంప్లాయిస్ సర్వే, వర్క్ ఫ్రమ్ హోం సర్వే, హౌస్ హోల్డ్స్ జియో ట్యాగింగ్, పి4 సర్వే, డెత్ వెరిఫికేషన్ సర్వే, పిఎసిఎస్ సర్వే లేథర్ ఆర్టిసన్స్ సర్వే, ఎన్‌పిసిఎల్ లింకేజ్ సర్వే, 0–6 సంవత్సరాల పిల్లల మిస్సింగ్ ఆధార్ సర్వే, నాన్ ఎపి రెసిడెంట్స్ సర్వే, శెలవు రోజుల్లో పని చేయించవద్దు అని పై అధికారులకు ఇచ్చిన ఆదేశాలను అవహేళన చేస్తూ ఆదివారం అని చూడకుండా పండుగ అని చూడకుండా పని పూర్తి చేయాల్సిందే అంటున్నారు. విధి నిర్వహణలో తాము చాలా అంటే చాలా ఒత్తిళ్లను, ఎదుర్కొంటున్నామంటూ ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ శాఖలోని దిగువ స్థాయి ఉద్యోగులతో సమీక్షించి తమ సమస్య పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్డి పి.యేసుబాబు మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

పిబి సిద్ధార్థలో బ్లిట్జ్ క్రీగ్ ప్రారంభం

మాట్లాడుతున్న రవి కె గుజ్జల

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : డిజిటల్ యుగంలో ఉద్యోగసాధన కన్నా ఉద్యోగకల్పన గొప్పదని, విద్యార్థులు స్టార్టప్ కంపెనీల స్థాపనపై దృష్టి నిలపాలని రాష్ట్ర మంత్రిత్వశాఖ అదనపు వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ రవి కె.గుజ్జుల (ఐఐటి, హైదరాబాద్) అన్నారు. బుధవారం విజయవాడలోని పి.బి.సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం, స్టూడెంట్ అసోసియేషన్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ సిద్ధార్థ ఆడిటోరియంలో నిర్వహించిన బ్లిట్జ్ క్రీగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. సమాజంలో 80 శాతం మంది అనుసరించే వారేనని, అలా కాకుండా సవాళ్లు ఎదుర్కొనే గేమ్ చేంజర్‌లుగా ఈతరం ఎదగాలన్నారు. డేటాఎనలిటిక్స్ సాయంతో, ఆర్పీఎ (రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్) తదితర నూతన సాంకేతికతలతో విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయన్నారు. అయితే సైబర్ నేరాలు ఆందోళన కలిగిస్తున్నాయని, మంచి పౌరుడు కాకపోతే సమాజానికే హానికరమని, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం సరికాదని అన్నారు. టాటా ఇన్నోవేషన్ హబ్ యువతరం నుంచి నూతన ఆలోచనలు కోరుకుంటోందని, అందరూ ముందుకు రావాలని కోరారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మేకా రమేష్, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డీన్ ఆచార్య రాజేష్ సి.జంపాల, కంప్యూటర్స్ విభాగాధిపతి, ప్లేస్ మెంట్ అధికారి డాక్టర్ కావూరి శ్రీధర్, డిప్యూటీ శాఖాధిపతి కోనేరు సుధీర్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటుకున్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.